## ఎకో ఫ్రెండ్లీ మట్టి వినాయకులను ప్రతిష్ఠించాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2వపేజీలో...


# కరీంనగర్ వార్త

బుధవారం 31, ఆగష్టు 2022 | 16 పేజీలు


# కారు పైకం 'సారు'కే



2 లో..

- అధికారుల వాహనాలకే అద్దె చెల్లింపులు
- స్వంత కార్లకు సర్కారు పైకం
- జిల్లాలో 350పైగా అద్దె కార్లు
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- పట్టింపులేని జిల్లా ఉన్నతాధికారులు
- దృష్టిసారించని ఇంటలిజెన్స్, ఏసిబి

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** అద్దెకార్లు అధికారులకు కలిసివచ్చాయి.. కారు జీతం సారు కే చేరుతోంది. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన అద్దెకార్లను పలువురు తమ ఇష్టారాజ్యంగా వాడుకుంటున్నారు. తమకు జీతం చాలదన్నట్లుగా అద్దె వాహనాలకు ప్రభుత్వం ఇచ్చే మెయింటెనెన్స్ డబ్బులనూ దండుకుంటున్నారు.. ఆస్తులనే కాకుండా అద్దె కార్లకు బినామీ పేర్లనే ఉపయోగిస్తున్నారు.. ప్రభుత్వ వాహనాలు లేకపోవడంతో అధికారులు తమ పర్యటనల కోసం, రాజువారీ కార్యక్రమాల కోసం అద్దె వాహనాలను తీసుకోవాలని ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇదే అదునుగా అధికారులు వారి పరిధిలో తమ బినామీల పేరుతో వాహనాలను అద్దెకు పెట్టి ప్రభుత్వ సొమ్మును సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ అవకాశాన్ని సొమ్ము చేసుకుంటూ నిబంధనలకు పాతర వేస్తున్నా.. జిల్లా ఉన్నతస్థాయి అధికారులు ఇవేమీ పట్టించుకోవడం లేదు.. జిల్లా వ్యాప్తంగా అద్దె వాహనాల రూపేణా ప్రతి నెల లక్షలాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా... పట్టన్నట్లే వ్యవహరిస్తున్నారు.

## మట్టి విగ్రహాలను ఉపయోగిద్దాం... పర్యావరణ కాలుష్యాన్ని నిర్మూలిద్దాం



- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

16వ పేజీలో...









## దసరాలోగా సెంట్రల్ లైటింగ్ ఏర్పాట్లు పూర్తి

9 కోట్లతో ఎన్టీఆర్ విగ్రహం నుంచి ఒద్యారం వరకు..

2 కోట్లతో మానకొండూర్ చెరువు అభివృద్ధి

పనులకు భూమి పూజ చేసిన మంత్రి గంగుల

2 లో..



2వపేజీలో...







# కారు పైకం 'సారు' కే

మొదటి పేజీ తరువాయి

జిల్లా ఉన్నతాదికారులు మినహా ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, ఆఫీస్ అవసరాల కోసం అద్దె వాహనాలను వినియోగిస్తున్నారు. ఓనర్ కమ్ డ్రైవర్ పథకం కింద అర్హులైన వారికి అద్దె వాహనాలను పెట్టుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. జిల్లాలో రెవెన్యూ, పంచాయితీరాజ్, డిఆర్‌డిఏ, మున్సిపల్, విద్యాశాఖ, వైద్యశాఖ, ఐసిడిఎస్, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ అధికారులు, మెప్మా, సహకార, తదితర ముఖ్య శాఖల అధికారులు అద్దె వాహనాలను వినియోగిస్తున్నారు. వీరిలో కొంత మంది జిల్లా అధికారులు అద్దె వాహనాలను కాకుండా.. సొంతవాహనాలను వినియోగిస్తూ బిల్లులు పొందుతూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. తమకు నచ్చిన వారితో లేదా వారి కుటుంబ సభ్యులు, బంధువుల పేరుతో అద్దె వాహనాలను కొనసాగిస్తున్నారు. నిరుద్యోగ యువతకు దక్కాల్సిన ఉపాధి అవకాశాలకు గండికొడుతూ సొంతలాభం పొందుతున్నారు. ఓనర్ కమ్ డ్రైవర్ పథకానికి అర్హులైన వారిని ఎంపిక చేసి వారిలో సీనియర్లకు అవకాశం కల్పించాలనే నిబంధన ఉన్నా.. అవేవీ అమలు కావడం లేదు. పసుపు రంగు నెంబర్ ప్లేట్ కలిగి ఉన్న వాహనాలను, అన్ని సౌకర్యాలు ఉన్న వాహనాలను తీసుకోవాల్సి ఉన్నా.. వాటిని పట్టించుకోవడం లేదు. కొంత మంది అద్దె వాహనాలను ఆఫీస్ అవసరాల కోసమే కాకుండా తమ కుటుంబ అవసరాల కోసం వినియోగిస్తున్నట్లు విమర్శలున్నాయి. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ వ్యవహారం జరుగుతున్నా.. ఉన్నతాధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. జిల్లావ్యాప్తంగా 3500 పైగా అద్దె వాహనాలున్నట్లు సమాచారం. గతంలో ప్రతి నెల రూ.24 వేలు అద్దె ప్రభుత్వం చెల్లించేది. పెరిగిన భారంతో ఆ అద్దెను 33వేలకు పెంచింది. జిల్లాలోని పలు కీలక శాఖల్లో అధికారులకు ప్రభుత్వ వాహనాలు లేకపోవడంతో కొంత మంది నిబంధనలు పాటిస్తున్నప్పటికీ మరికొంత మంది నిబంధనలను పూర్తిగా తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు.

**స్వంత కార్లకు సర్కారు పైకం!**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ శాఖలే కాకుండా అన్ని మండలాలు, మున్సిపాలిటీ, రెవెన్యూ డివిజన్ ప్రాంతాల్లోనూ ఇదే తంతు సాగుతోంది. జిల్లాలోని మండలాల్లో తహసీల్దార్, ఎంపిడివోలు, రెవెన్యూలో ప్రభుత్వ వాహనాలు లేవు. దీంతో రోజువారీ కార్యక్రమాల కోసం అద్దె వాహనాలను వనియోగిస్తున్నారు. డిఆర్‌డీఏలోనూ జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు, అడిషనల్ డీఆర్‌డీవోలు క్షేత్రస్థాయి పర్యటనలను అద్దె వాహనాలను వినియోగిస్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లా స్థాయి అధికారుల పర్యటన కోసం దాదాపు ఆరు అద్దె వాహనాలను వాడుతున్నారు. ఐసిడిఎస్‌లోని ప్రాజెక్టుల పరిదిలోనూ నాలుగైదు వాహనాలను అద్దె ప్రాతిపదికన నడుస్తున్నాయి. సివిల్ సప్లయిస్ డిఎం, జిల్లా పౌరసరఫరాల అధికారి, విద్యాశాఖలో, నగర కార్పోరేషన్‌లో దాదాపు 15 వాహనాలు, ఎస్సీ ఎస్టీ, బిసి, మైనార్టీ అభివృద్ధి అధికారులు, సహకారశాఖ, మెప్మా, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు అద్దె వాహనాలను వినియోగిస్తున్నారు. ఆయాశాఖల్లో కొనసాగుతున్న అద్దె వాహనాలకు ప్రభుత్వం అద్దె చెల్లిస్తుండగా కొంత మంది ప్రభుత్వ అధికారులు తమ కుటుంబ అవసరాలకు వాహనాలను తిప్పుతున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**సొమ్మొకరిది.. సోకొకరిది..!**

కొంత మంది జిల్లాస్థాయి అధికారులు వారి మామయ్య పేరు మీద, అన్నా తమ్ముళ్ల పేరుమీద, బామ్మర్దుల పేర్లతో బినామీల కింద ప్రభుత్వ అద్దె వసూలు చేస్తున్నారు. ఆయా అధికారుల ఇండ్లల్లో తక్కువలో తక్కువ ఒక బ్రాండెడ్ కారు తప్పనిసరిగా ఉంది.. ఇక రెండు, మూడు కార్లున్న వారూ ఉన్నారు. కొంత మంది పొరుగు జిల్లాల నుంచి వస్తూ విధులు నిర్వహిస్తుండగా అద్దె వాహనాలనే సొంత పనులకు వినియోగిస్తున్నారనే ఆరోపణలున్నాయి... కొంత మంది అద్దె వాహనాల యజమానులు అధికారులు చెప్పినట్లు వినకపోతే బిల్లులు పెండింగ్ పెడుతున్నట్లు తెలుస్తోంది. పేరుకు బారీ బడ్జెట్ రంగమైన ఓ శాఖలో రెండేళ్లుగా అద్దె కారు వాడి ఆ యజమానిని ముప్పు తిప్పలు పెడుతున్నట్లు తెలిసింది. ప్రతి నెల 2500 కిలోమీటర్లు తిరిగితేనే అద్దె చెల్లించాల్సి ఉన్నా.. కొంత మంది అధికారులు వాహనాలు తిరగకున్నా.. అద్దె చెల్లిస్తున్నారనే ఆరోపణలున్నాయి. జిల్లాలో అద్దె వాహనాల బిల్లులు దాదాపు ఆరునెలలుగా పెండింగ్‌లో ఉండడంతో వాహనాల మెయింటెనెన్స్ భారమైందని పలువురు వాహనాల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెల లక్షల నుంచి కోట్ల రూపాయల వరకు ప్రభుత్వం అద్దె కార్లకు చెల్లిస్తోంది. ఇందులో దాదాపు 70 శాతం అధికారులే వినియోగించుకుంటున్నట్లు తెలుస్తోంది. అద్దె వాహనాలకు చెల్లించే సొమ్ము ప్రభుత్వం ఈ మద్య లేటుగా ఇస్తున్నప్పటికీ అధికారుల జేబుల్లోకే చేరుతున్నాయి. ఇక అద్దె వాహనాల యజమానులను సైతం తిప్పించుకుంటూ.. కొంత మంది పెద్ద మొత్తం డబ్బులకు కమిషన్లకు కక్కుర్తి పడుతున్నట్లు తెలుస్తోంది. పొరుగు జిల్లాల్లో మాదిరిగా ఏసీబి ఏకకాలంలో దృష్టిసారిస్తే అద్దె కార్ల బాగోతం బయటపడే అవకాశముంది.

## దసరాలోగా సెంట్రల్ లైటింగ్ ఏర్పాట్లు పూర్తి

మొదటి పేజీ తరువాయి

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు రాష్ట్ర బిసి, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ అభివృద్ధిలో భాగంగా మంగళవారం శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆద్వర్యంలో సుమారు 9 కోట్ల నిధులతో నగరంలోని ఎన్టీఆర్ విగ్రహం నుంచి సిరిసిల్ల బైపాస్ రోడ్డులో పద్మనగర్ మీదుగా ఒద్యారం వరకు 8 వందల సెంట్రల్ లైటింగ్ పోళ్లను ఏర్పాటు చేసే పనులను ప్రారంభం చేశారు. దసరాలోగా సెంట్రల్ లైటింగ్ పనులను పూర్తి చేసి అందించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వం సుడా పరిధిలోని ప్రాంతాలన్నింటినీ అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కరీంనగర్ చుట్ట పక్కల ప్రాంతాలను కూడా సూడా నిధులను కేటాయించి అభివృద్ధి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఎన్టీఆర్ విగ్రహం నుంచి సిరిసిల్ల బైపాస్ పద్మానగర్ మీదుగా ఒద్యారం వరకు 8 వందల పోల్స్ ఏర్పాటు చేసి చక్కటి లైటింగ్ ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఇప్పటికే టెండర్లు పూర్తి కావడంతో పనులను ప్రారంభించామని తెలిపారు. ఎల్లో కలర్‌లో ఉండే వార్మ్ లైట్లు మంచు పడుతున్న సమయంలోనూ రోడ్డు స్పష్టంగా కనిపిస్తుందని



తెలిపారు. కరీంనగర్ నుంచి సిరిసిల్ల వరకు 100 కోట్లతో ఫోర్ లైన్ రోడ్డును అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామని స్పష్టం చేశారు. ఎలగందల్ క్రాస్ రోడ్డు వద్ద కొత్తగా ఐలాండ్‌ను సుందరీకరిస్తున్నట్లు తెలిపారు. 2 కోట్లతో మానకొండూర్ చెరువును సుందరంగా అభివృద్ధి చేసి త్వరలోనే అందుబాటులోకి తెస్తామన్నారు. కార్యక్రమంలో మేయర్ సునీల్‌రావు, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు, వైస్ చైర్మన్ సేవా ఇస్లావత్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, కార్పోరేటర్ బోనాల శ్రీకాంత్, పలువురు కార్పోరేటర్లు, సుడా డైరెక్టర్లున్నారు.

## ఎకో ఫ్రెండ్లీ మట్టి వినాయకులను ప్రతిష్టించాలి

మొదటి పేజీ తరువాయి

**– జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంట్లో మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సిరసిల్ల కుమ్మరి సంఘం అద్వర్యంలో తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలను అధికారులు సిబ్బందికి పంపిణి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ అప్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వాడకాన్ని తగ్గించి మట్టి వినాయక విగ్రహాలతో జల కాలుష్యం పెరిగి మానవాళికి ముప్పు వాటిల్లుతుందని గుర్తు చేశారు. వినాయక విగ్రహాలను మట్టితో ఆకర్షరణీయంగా రుపొందించిన సిరిసిల్ల కుమ్మరి సంఘం ప్రతి నిధులు శంకర్, వెంకటేశ్వర్లు, సతీష్, దేవరాజు, పర్శరాములు, సందీప్‌లను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, బిసి వెల్ఫేర్ అధికారి మోహన్ రెడ్డి, ఎస్సి కార్పోరేషన్ ఈడి వినోద్ కుమార్, డిపిఆర్ఓ దశరథం, పరిపాలన అధికారి గంగయ్య, శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.



## హరీష్ కుటుంబానికి న్యాయం చేస్తా

**- ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**శంకరపట్నం, ప్రభాత వార్త:** ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ముంజ హరీష్ కుటుంబానికి అండగా ఉండి న్యాయం చేస్తానని పెద్దపల్లి జిల్లా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. మంగళవారం ఎమ్మెల్యే హరీష్ కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... శంకరపట్నం మండలం అంబాలపూర్ గ్రామానికి చెందిన ముంజ హరీష్ పెద్దపల్లి జిల్లా రామగుండం కర్మాగారంలో ఉద్యోగం కోసం దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోయి కమాన్‌పూర్ మండలం సిద్ధపల్లి శివారులో వ్యవసాయ బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం చాలా బాధాకరమని, హరీష్‌ను మోసం చేసిన మధ్య దళారులపై కఠిన చర్యలు తీసుకోవడానికి తన వంతు కృషి చేస్తానని, రామగుండం ఎరువుల కర్మాగారం (ఆర్ఎఫ్‌సిఎల్)లో హరీష్ భార్య రవళికి ఉద్యోగం, హరీష్ కొడుకుల చదువు తానే స్వయంగా చూసుకుని ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాశిపేట లింగయ్య, శంకరపట్నం వైస్ ఎంపిపి పులికోట రమేష్ తదితరులు ఉన్నారు.

## సంఘటిత పోరాటాలతో బిసిల అభ్యున్నతి

**బిసిల అభివృద్దే లక్ష్యంగా రాజీలేని పోరాటం**

**బిసి సంక్షేమ సంఘం**

**ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆది మల్లేషం**

*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*



సంఘటిత పోరాటాలతోనే బిసి కులాల న్యాయమైన హక్కులు, అభ్యున్నతి సాధ్యమవుతాయని జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఆది మల్లేషం అన్నారు. వెనుకబడిన కులాల అభ్యున్నతే లక్ష్యంగా రాజీలేని పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. మంగళవారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో ఆయన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు, జాతీయ నాయకుడు శ్రీధర్‌రాజు, యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ జాతీయ నాయకత్వం అప్పజెప్పిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసిల పట్ల ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిసి సంక్షేమశాఖలు పేరుకే తప్ప బడ్జెట్ లేక నిర్వీర్యమైపోయాయన్నారు. బిసిలకు ఇస్తామన్న ఉపాధి రుణాలకు గ్రహణం వీడడం లేదన్నారు. బిసిలను నిర్లక్ష్యం చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కమిటీలను బలోపేతం చేసి అలుపెరగని ఉద్యమాలు చేస్తామన్నారు. సమావేశంలో జాతీయ నాయకుడు శ్రీధర్‌రాజు, యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిసి విధ్యార్థి సంఘం జాతీయ కో ఆర్డినేటర్ అరుణ్‌బాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి రణదీర్ సింగ్, సంఘ నాయకులున్నారు.

# నేటి నుండి వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**- వాడవాడల్లో ప్రతిష్టించనున్న**

**గణపతి విగ్రహాలు**

మంథని - ప్రభాతవార్త



బాద్రపద శుక్ల చవితి రోజున నిర్వహించుకునే వినాయక చవితిని పురస్కరించుకుని నేటి(బుధవారం) నుండి వాడవాడల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించు కోనున్నారు. శివపార్వతుల పుత్రుడు శ్రీ విఘ్నేశ్వరుని పుట్టిన రోజున ఈ ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించు కుంటారు. దీనిలో భాగంగా మంథని డివిజన్‌లోని అన్ని గ్రామాల్లో వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పూజలు నిర్వహించు కుంటారు. 9రోజుల పాటు ఎక్కడ చూసిన భక్తిభావంతో వినాయకుని విగ్రహాలకు పూజలు నిర్వహించనున్నారు. మంథని పట్టణంలో దాదాపు 50కిపైగా వినాయక విగ్రహాలను నెలకొల్పనున్నారు. దీనిలో భాగంగా 9రోజుల పాటు వివిధ వినాయక మండపాల వద్ద భక్తులకు అన్నదానాలు ఏర్పాటు చేస్తారు. మంథని పట్టణంలో వంద సంవత్సరాలు నిండిన వినాయక మండపాలు ఉండటం విశేషం, తొమ్మిదిరోజుల పాటు భక్తి భావంతో పూజలు అందుకున్న వినాయకులను నవరాత్రుల అనంతరం ఆనందోత్సవాల నడుమ గోదావరి నదిలో నిమజ్జనం చేస్తారు. దీనికోసం పోలీసులు ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా గట్టి బందో బస్తుతో పాటు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని భక్తులకు సూచిస్తున్నారు.

## వరదభాధితులకు అండగా నిలిచిన లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్

మంథని రూరల్ - ప్రభాతవార్త



ఇటీవలకురిసిన భారీవర్షాలు వరదలతో తీవ్రంగా నష్టపోయిన మంథని పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వరదభాదితులకు లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ సభ్యులు అండగా నిలిచి వారికి నిత్యవసర సరుకులు అందించారు. మంగళవారం మంథని పట్టణంలోని ఎస్ఎల్‌బి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి ఆధ్వర్యంలో వరద భాదితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. వరద ముంపునకు గురైన దాదాపు 80 కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్టు గవర్నర్ నారాయణరెడ్డి, ఒకటవ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాజిరెడ్డి, రెండవ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్‌రావు, ఆర్‌సి జైపాల్‌రెడ్డి, జడ్‌సి శ్రీనివాస్, బాపురావు, మంథని లయన్స్ ప్రసిడెంట్ మేడగోని వెంకటేశ్, సెక్రకటరీ ముస్కుల లోకేందర్‌రెడ్డి, ఇల్లెందుల కిశోర్, మేడగోని రాజమౌళిగౌడ్, బాపు, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## మట్టివిగ్రహాలనే పూజిద్దాం

**పర్యావరణాన్ని కాపాడుదాం: ఇంచార్జీ జీయం**

రామగిరి-ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలనే నెలకొల్పి వాటిని పూజిస్తూ పర్యావరణాన్ని కాపాడుదామని ఆర్జీ3 ఏరియా ఇంచార్జీ జనరల్ ఎన్. రాధాకృష్ణ మంగళవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యలయంలో గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్యతో పాటు అధికారులతో నేడు వినాయకచవితిని పురస్కరించుకొని కలిసి సింగరేణి సేవ సంస్థ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నేడు వివిధ ఆలయాల్లో, కాలనీల్లో నెలకొల్పే విగ్రహాలు మట్టితో తయారు చేసినవి మాత్రమే నెలకొల్పి పూజిద్దాంమని, అదే విధంగా పర్యావరణంను కాపాడటంలో భాగంగా ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలనే నెలకొల్పాలని అన్నారు. అదే విధంగా నేడు ఉదయం వినాయక చవితిని పురస్కరించుకొని రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాగంణంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేయ్యడం జరుగుతుందని ప్రతి ఒక్కరు పాల్గోన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి, పర్సనాల్ డిజియం విలాస్ శ్రీనివాస్ పోద్దార్, చంద్రశేఖర్, హీర్యా, నాగేశ్వర్ రావు, పద్మరాజు, తదితరులున్నారు.

## ముఖ్యమంత్రి కార్యక్రమాలతో రైతుల జీవన విధానంలో మార్పులు

**: ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

రాయికల్, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగంపై తీసుకుంటున్న చర్యలు, కార్యక్రమాలతోనే రైతుల జీవన విధానంలో మార్పులు జరుగుతున్నాయని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార అన్నారు. మండలంలోని ఆలూర్, రాజనగర్, ఉప్పుమడుగు, అయోధ్య, కుమ్మరిపల్లి, మైతాపూర్ గ్రామంలో నూతనంగా మంజూరైన 341ఆసరా పెన్షన కార్డులు, 10మంది లబ్దిదారులకు 2లక్ష విలువ గల సీయం సహాయ నిధి, కళ్యాణ లక్ష్మీ చెక్కులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీడీ కార్మికులకు పెన్షన్ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, నేడు బీడీలు రద్దు చేసి కార్మికుల పొట్టకొట్టే రీతిలో కేంద్ర ప్రభుత్వ వైఖరి ఉందన్నారు. 43లక్షల మంది రైతులకు ఏటా 25వందల చొప్పున ఇన్సూరెన్స్ కడుతున్నారన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో ప్రతి గ్రామానికి ట్రాక్టర్ ట్యాంకర్ కంపోస్టు షెడ్, వైకుంఠదామం, పార్కులు ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సహాకార సంఘం సిబ్బందికి ఆరోగ్యభీమా కార్డులు

మంథని రూరల్ - ప్రభాతవార్త



ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘంలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరోగ్య భరోసా కల్పించటానికి గాను కరీంనగర్ జిల్లా సహాకార కేంద్ర బ్యాంకు ద్వార ఆరోగ్య భీమా కల్పించినట్లు సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం స్థానిక సింగిల్‌విండో సోసైటీ కార్యాలయంలో పిఏసిఎస్ ఉద్యోగులకు ఆరోగ్య భీమా కార్డులను ఆయన అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సహాకార సంఘాల ఉద్యోగులకు ఆరోగ్య భీమా కార్డులు అందించటంతో వారికి భరోసా కలుగుతుందన్నారు. ఉద్యోగులకు ఏలాంటి అనారోగ్యం కల్గినా ఆకస్మిక ప్రమాదాలు జరిగినా ఏలాంటి సహాయం అందే అవకాశాలు లేకపోవటంతో ఇలాంటి ఆరోగ్య భీమా కార్డులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. సేఫ్‌వే ఇన్సురెన్సు ద్వార ఒక్కొక్క ఉద్యోగి పేరిట రూ.2లక్షల ఆరోగ్య భీమా సహాకార బ్యాంకు ద్వార చేయించటం జరిగిందన్నారు. ఈ సందర్బంగా కెడిసిసి బ్యాంకు చేర్మన్ రవిందర్‌రావుకు కరీంనగర్ బ్యాంకు సిఇవో సత్యనారాయణరావు,మంథని బ్యాంకు మేనేజర్ దుమ్మని లక్ష్మణ్‌లకు సహాకార సంఘం పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, సిఇవో మామిడాల ఆశోక్ కుమార్ తో పాటు సంఘం సిబ్బంది ఉన్నారు.

## చేనేత మగ్గంపై కేసీఆర్ చిత్రపఠ జ్ఞాపిక అందజేత

సుల్తానాబాద్, ప్రభాతవార్త:





పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ను స్టేజీపై పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జూలపల్లి జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ చేనేత శాలువాతో కేసీఆర్‌ను ఘనంగా సత్కరించి చేనేత మగ్గంపై కేసీఆర్ చిత్రపఠ జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గంలోని పద్మశాలి కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. మునుగోడులో జరగనున్న ఉప ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో పద్మశాలీల కులస్తులు దాదాపు 40వేల పైచిలుకు ఓట్లన్ని టీఆర్ఎస్ వైపే ఉన్నాయని మునుగోడు నియోజకవర్గ ఎలక్షన్ ఇంచార్జి పద్మశాలి తరఫున రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ్పీటీసీ లక్ష్మణ్‌కు బాధ్యతలు అప్పగిస్తే పద్మశాలి కులస్తుల ఓట్లు టీఆర్ఎస్ వైపు ఎక్కువగా ఉంటాయని సంఘం నాయకులు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ముస్తాబైన వినాయక మండపాలు

**నేటి నుండి వినాయక నవరాత్రోత్సవాలు ప్రారంభం**

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంతో పాటూ మండలం లోని అన్ని గ్రామాల్లో వినాయక నవరాత్రోత్సవాలకు వినాయక మండపాలు సర్వం సిద్ధమయ్యాయి. యువకులు, కుల సంఘాల సభ్యులు వినాయకులను నెలకోల్పేందుకు వారం రోజుల నుండి చేస్తున్న ఏర్పాట్లు చివరి దశకు చేరుకున్నాయి. కాగా నేటి వినాయక నవరాత్రోత్సవాలు ప్రారంభం కానుండడంతో యువకుల్లో, చిన్నపిల్లలో కోలాహలం నెలకొంది. 9రోజుల పాటూ వినాయకున్ని ప్రతిష్టించి అత్యంత భక్తిశ్రద్ధలతో వినాయకుని పూజించేందుకు సిద్ధంగా ఉన్నారు.

## మాజీ మంత్రి ఈటెలకు పరామర్శ

కోరుట్ల, ప్రభాతవార్త



మాజీ మంత్రి, బీజేపీ ఎమెమ్మెల్యే ఈటెల రాజేందర్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కాగా ఆయన కుటుంబాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నరిసింగరావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులున్నారు.

## ఎల్ఓసీ అందజేత

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని రాజపూర్ గ్రామంకు చెందిన ఎడి.అప్జల్‌కు ఎల్ఓసీని జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్ వ్యక్తిగత పిఏ మంగళవారం అందజేశారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని రాజపూర్ గ్రామంకు చెందిన అప్జల్ అనారోగ్యంతో హైదరాబాదలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చిక్సిలు పొందుతున్నారు. ఈ క్రమంలో ముందస్తుగా ఆర్థిక సహాయం కొరుతూ జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్‌కు విన్నవించగా ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2.5లక్షల ఎల్ఓసీని మంజూరు చేయించిన జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకం వ్యక్తిగత పిఏ హైదరాబాదలోని ప్రైవేట్ ఆసుపత్రికి వేళ్ళి లబ్దిదారుకు అందించారు.

## సింగరేణి అధికారుల నిర్లక్ష్యంకు నిదర్శనం

### అసంపూర్తిగా బాస్కెట్ బాల్ కోర్టు

### ఏళ్ళుగా క్రీడాకారులకు శాపం

రామగిరి-ప్రభాతవార్త



రెండు ఏళ్ళుగా సింగరేణి అధికారుల నిర్లక్ష్యంను అద్దం పట్టేలా నిదర్శనంగా అసంపూర్తిగా బాస్కెట్ బాల్ కోర్టు నిత్యం దర్శనమిస్తోంది. దీంతో ఏళ్ళుగా కార్మిక, క్రీడాకారులకు శాపంగా మారింది. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో క్రీడాకారుల సౌకార్యార్థం గత రెండు సంవత్సరాల క్రితం అప్పటి జీయంం కె.సూర్యనారాయణ ప్రత్యేక చొరవతో ఏరియాలోని సివిల్ డిప్టార్మెంట్ నుంచి రూ.2 లక్షల నిధులను కార్మిక క్రీడాకారుల విన్నపంతో కేటాయించారు. అయ్యితే దీంతో బాస్కెట్ బాల్ కోర్టు నిర్మాణంకు ఆర్జీ3 యాజమాన్యం శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో కోర్టు ఏర్పాటుకు పనులను ప్రారంభించి చుట్టూ గ్రౌండింగ్‌తో పాటు రెండు పోల్స్ వేసి మధ్యలోనే అసంపూర్తిగా ఒదిలేసారు. దీంతో ఈ ఏరియాలోని కార్మిక, క్రీడాకారులకే కాకుండా, వారి కుటుంబాల పిల్లలకు, ప్రభావిత గ్రామాల క్రీడాకారులకు శాపంగా మారుతుంది. ఇన్ని సంవత్సరాలుగా బాస్కెట్ బాల్ కోర్టు నిర్మాణంను పూర్తి చెయ్యకపోవడంలో అధికారుల నిర్లక్ష్యం ఏంతుందో ఇట్టి అర్ధమైతుందని విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇక గెలిచిన గుర్తింపు సంఘం నాయకులు అవి చేశాం, ఇవి చేశాం అని డబ్బా కొట్టుకోవడంకేనా అని వివిధ యూనియన్ సంఘాల నాయకులు, కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అసంపూర్తిగా మిగిలిన బాస్కెట్ బాల్ కోర్టు పూర్తి చేసి కార్మిక, క్రీడాకారులకే కాకుండా, వారి కుటుంబాల పిల్లలకు, ప్రభావిత గ్రామాల క్రీడాకారులకు అందుబాటులోకి అధికారులు తీసుకొస్తారో, ఆ దిశగా గెలిచిన గుర్తింపు సంఘం నాయకులు కృషి చేస్తారో వేచి చూడాలి.

## గోళ్ళ రమేష్, బానోతు కర్ణలకు ప్రసంసలు

రామగిరి-ప్రభాతవార్త



సింగరేణి సంస్థలో గిరిజన బ్యాక్ లాగ్ ఉద్యోగాల సాధనకు అలు పేరుగని కృషి చేసిన అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్య క్షులు గోళ్ళ రమేష్, సింగ రేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బానోతు కర్ణలను కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే ప్రత్యేకంగా సోమవారం అభినందించారు. వివరాల్లోకి వేళ్ళితే సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో ఫారెస్ట్ డిజియంగా( సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా) వ్యవహరింస్తున్న బానోతు కర్ణలు, అలాగే అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ ఉప్యాక్షులు గోళ్ళ రమేష్‌లు ఏళ్ళుగా 665 బ్యాక్ లాగ్ పోస్టుల, మరియు 300 భూనిర్వాసితుల బదిలీ వర్క్‌ర్ల పోస్టులను సాధించడంలో వారు కీలంకంగా అలుపేరుగని భూమికను పోషించారని, ఈ సందర్భంగా వారిని సోమవారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన అంబేద్కర్ టీవి షేర్స రిలీజ్, స్నేహ అంబేద్కర్ టీవి ప్రమోట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గోన్న కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే ప్రత్యేకంగా వారిని అభినందించి బహుమతి ప్రధానం చేశారని, ఈ సందర్భంగా రామగిరి మండంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని గిరిజన ఉద్యోగులు పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

## చెంజర్ల విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ రమేష్ బాధ్యతలు

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని చెంజర్ల విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ గా మెరుగు రమేష్ నూతన బాధ్యతలను మంగళవారం చేపట్టారు. ఏఈ రమేష్ కరీంనగర్ టెక్నీషియన్, ఎంఆర్‌టి డివిజన్ నుండి బదిలీపై వెళ్లారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఏఈ రవీందర్‌రెడ్డి కరీంనగర్ హెచ్‌టిసి డివిజన్ పరిధికి బదిలీపై వెళ్లారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఏఈ రమేష్ కు విద్యుత్ శాఖ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపి, స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ సిబ్బంది సంపత్‌కుమార్, నరేందర్, వెంకటరమణ, విజయ్, శ్రీకాంత్, బాబు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు వరదముంపు ఊసెత్తని ముఖ్యమంత్రి

**- మున్సిపాలిటికి ప్రకటించిన కోటి వరదభాదితులకు అందించాలి**

**- బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త

ఇటీవలి భారీవర్షాలు వరదల కారంగా తీవ్రంగా నష్టపోయిన మంథని ప్రాంతం గురించి కాని కాళేశ్వరం ప్రాజెక్టు ముంపు గురించి మాట్లాడని ముఖ్యమంత్రి కెసిఆర్ మంథని మున్సిపాలికి కేటాయించిన రూ కోటి నిధులను వరదల్లో నష్టపోయిన వారికి అందించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటన విడుదల చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ సభలో మాట్లాడుతూ పక్కనే వరదల్లో తీవ్రంగా నష్టపోయిన మంథని ప్రాంతం గురించి కాని కాళేవ్వరం ప్రాజెక్టు గురించి కాని మాట్లాడ కపోవటం విచారక రమన్నారు. వరదల్లో నష్టపోయిన రైతాంగానికి ముంపుతో మునిగిపోయిన ప్రజలకు ఏవిధంగా ఆదు కుంటామో కూడ ముఖ్య మంత్రి చెప్పకపోవటం సిగ్గు చేటన్నారు. మంథని మున్ని పాలిటి కేటాయించిన రూ.కోటి రూపాయలను ఈ ప్రాంతంలో వరదల్లో నష్టపోయిన ప్రజలకు రైతులకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున ఆర్థిక



సహాయం అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి గొప్పగా చెప్పుకునే ముఖ్యమంత్రి పెద్దపల్లి జిల్లాకు వచ్చి జిల్లాలో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఎందుకు మాట్లాడలేదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి సభలో తాము కెసిఆర్‌ను నిలదీస్తామని భయపడి జిల్లా వ్యాప్తంగా బిజెపి నాయకులను పోలీసులతో నిర్బంధించారని బిజెపి పార్టీ అంటే కెసిఆర్ భయపడుతున్నాడని ఆయన అన్నారు. ఇప్పటికైన మంథని ప్రాంతంలో వరదల్లో నష్టపోయిన వారికి వెంటనే ఆర్థిక సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## మట్టి గణపతుల పంపిణీ

మెట్‌పల్లి / ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



వినాయక చవితిని పురస్కరించుకుని పట్టణంలోని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు కట్కం రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ నేడు వినాయక చవితి రోజున పాతబస్టాండ్ వద్ద పట్టణ, గ్రామీణ ప్రజలకు దాదాపు సుమారు 2వేల మట్టి గణపతులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇట్టి మట్టి గణపతులను పట్టణ, గ్రామీణ ప్రజలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఇల్లెందుల శ్రీనివాస్, ఇందూరు రాకేష్, మహాజన్ నర్సింలు, మహజన్ శివకుమార్, నర్సింగరావు, సునీల్‌రావు, దొంతుల పవన్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం....**

మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో అక్షయ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను మంగళవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గూడ కర్రోల్ల రాంరెడ్డి, సంస్థ అధ్యక్షుడు శ్రీరామోజి ప్రవీణ్, ఉపాధ్యక్షుడు నందగిరి సతీస్‌చందర్, ప్రధాన కార్యదర్శి పసునూరి రమేష్, కోశాధికారి వెల్ముల రాము, సంయుక్త కార్యదర్శి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాం

**: ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట పట్టణ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని కోరుట్ల ఎమెమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని పురపాలక సంఘ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మెన్ అన్న ం లావణ్య అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ కౌన్సిల్‌లో 28అంశాలను కౌన్సిల్ సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. 9వ వార్డులో రూ. 5లక్షలతో మురికి కాల్వ, ఏసుకోనిగుట్ట పిగ్ ఫాంలో బ్యాలెన్స్ వర్క్ చేయుటకు రూ. 5లక్షలు, తాళ్ల చెరువు వద్ద షాదీఖానా దగ్గర టాయిలెట్స్ నిర్మించుటకు రూ. 10లక్షలు, గడిబురుజుకు ఫ్లడ్ లైట్స్, సిరీస్ లైట్స్ ఏర్పాటుకు రూ. 1లక్ష, వార్డు నెంబర్లు 11, 16, 18, 19, 33లలో స్లాబ్ కల్వర్టు, డ్రైన్, గుంతల్లో డస్ట్ పూడ్చుటకు ఇతర అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు అనంతరం విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఏఈలు పిప్పోజి రవి, జక్కుల అమరేందర్‌లను ఎమెమ్మెల్యే, చైర్మెన్, కౌన్సిల్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, మున్సిపల్ కమీషనర్ అయాజ్, డిప్యూటీ ఈఈ అభినయ్, పీపీఓ రమ్య, ఏఈ లక్ష్మి, మేనేజర్ శ్రీనివాస్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల కొరకై రైతులు ఆధార్‌కార్డు తీసుకుని రావాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ఎరువుల కొరకై రైతులు ఆధార్ కార్డు తీసుకుని ఫర్టిలైజర్ దుకాణాలకు రావాలని వ్యవసాయ ఆధికారి లావణ్య తెలిపారు. మంగళ వారం మండలంలోని కుస్తాపూర్ గ్రామంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో ఎరువుల నిల్వలను వ్యవసాయ ఆధికారి పరిశీలించారు. కాగా స్టాక్ రిజిష్టర్ ఇపిఒఎస్ బ్యాలన్స్ టాలలీ కానందున సదరు డీలర్‌కి రూ.7462 విలువ గల ఎరువులను నిలుపుదల చేయాలని నోటిస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీలర్స్ తప్పనిసరిగా ఇపిఒఎస్ ద్వారానే ఎరువుల అమ్మకాలు జరపాలని, నిర్ధిష్ట కాల పరమితి కల్గిన లైసెన్స్ ఆధార పత్రాలు అమ్మకం నిలువ ప్రదేశాలు అడ్రస్‌లు స్టాక్ రిజిష్టర్‌లు ధరల రిజిష్టర్ ధరల పట్టికలు బిల్ బుక్‌లు, తమ దుకాణాలలో కల్గి ఉండి వ్యాపార లావాదేవిలు నిర్వహించాలని తెలిపారు.

## శ్రీవేంకటేశ్వర కళ్యాణ మండపాన్ని అభివృద్ధి చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీవేంకటేశ్వర కళ్యాణ మండపం అభివృద్ధి చేయాలని కోరుతూ బీజేపీ కౌన్సిలర్లు మాడవేని నరేష్, మొలుమూరి అలేఖ్య, దాసరి సునీత, శీలం జయలక్ష్మి, పెండెం గణేష్‌లు ఎమెమ్మెల్యేకు వినతి చేశారు. గత 6నెలల నుండి ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం పెట్టాలని వినతి చేసిన స్పందన లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు.

## శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాలలో వీడ్కోలు హంగామా

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని పోతని భూమయ్య ఫంక్షన్‌హాల్‌లో స్థానిక శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక, సినీ నృత్యాలు ఎంతగానో ఆకట్టున్నాయి. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను ఆధిరోహించాలన్నారు. డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు అనే ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, దానికి విద్యార్థులు అన్ని రకాల సిద్ధంగా ఉండాలని, కొత్త ఆలోచనలలో కొత్త రంగాలోకి వెళ్లి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విఫణిలో ప్రవేశించి పేరు ప్రఖ్యాతలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాల విద్యార్థులు ఎంఏ.బారీ, బండి మహదేవ్, పోతని ప్రవీణ్, పోతని నవీన్‌కుమార్‌లతో పాటూ కొత్త రాజు, పోతని లక్ష్మి భవాని, ఉపన్యాసక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

### -వివేకానంద విద్యాసంస్థల అధినేత పి లక్ష్మారెడ్డి

గంగాధర,ప్రభాతవార్త..

వినాయకచవితి పురస్కరించుకొని మట్టి వినాయకుని విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యవరణాన్ని కాపాడాలని వివేకానంద విద్యాసంస్థల అధినేత లక్ష్మారెడ్డి అన్నారు. గంగార మండలం మధురానగర్‌లో వివేకానందా లిటిల్ జినియర్స్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులతో మట్టి వినాయకులను తయారు చేసి పంపిణి చేశారు. రసాయనాలతో కూడిన విగ్రహాలతో వాతావరణం కలుషితం అవుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో యాజ మాన్యం గుడి అనంతరెడ్డి,పి.ఉషారాణి,నర్సింగారావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.,

## అబివృద్ధికి ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరికలు

### - ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రబాతవార్త:



మండల పరిధిలోని రాగంపేట గ్రామానికి చెందిన యువకులు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అభివృద్ధి పనులకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి లత రాజేశం, టిఆర్ఎస్వి జిల్లా అద్యక్షులు ద్యావ మదుసుదన్ రెడ్డి, టిఆర్ఎస్వి మండల అద్యక్షులు సిరవేణి శ్రీకాంత్, పాల్గొన్నారు. గోపు శ్రీనివాస్ రెడ్డి, దీకొండ సాగర్, దీకొండ లచ్చయ్య, నవీన్, శ్రవణ్, మధు, శ్రావణ్, అరవింద్, అజయ్, వంశీ, బండ హరీష్, కొత్తూరి విష్ణు, కుంటల నిఖిల్ తదితరులు పార్టీలో చేరారు.

## వినాయక మంటపాలకు ఉచిత కరెంటు అందించాలి

### - విహెచ్‌పి అద్యక్షులు పడకంటి క్రిష్ణ

చొప్పదండి ప్రబాతవార్త:



విశ్వ హిందు పరిషత్ చొప్పదండి శాఖ ఆద్వర్యంలో స్థానిక అయ్యప్ప దేవాలయం నందు పడకంటి క్రిష్ణ అద్యక్షతన కమిటి సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ అద్యక్షులు పడకంటి క్రిష్ణ మాట్లాడుతూ పట్టణంలో గత 7 సంవత్సరాలుగా విహెచ్‌పి ఆద్వర్యంలో ప్రతి పండగను ఘనంగా నిర్వహిస్తున్నామని హిందువులంతా పెద్ద ఎత్తున నిర్వహించుకునే పండుగలలో వినాయక చవితి ఒకటని, పూజలలో మొదటి పూజ అందుకునే గణనాథునికే పర్మిషన్‌తీసుకోవలంటూ ప్రభుత్వం ఆంక్షలు విధించడం సరికాదని ఎలాంటి ఇబ్బందులు ఆంక్షలు లేకుండా ప్రభుత్వమే ఉచిత కరెంటు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హిందు ఉత్సవ కమిటి కన్వీనర్‌గా ఎన్నం మునిందర్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో చేపూరి సత్యనారాయణ, కటుకం మల్లికార్జున్, దండే మహేష్, పొన్నాల తిరుపతి, దూస రాము, కొక్కుల ప్రణీత్, ఇప్పనపల్లి తుకారం, చిలుకునూరి లక్ష్మిరాజం, పాల్గొన్నారు.

## నాచుపల్లిలో ఆసరా పెన్షన్లు

కొడిమ్యాల ప్రభాతవార్త:



నాచుపల్లిలో ఆసరా పెన్షన్లు లబ్దిదారులకు కార్డులు పంపిణి చేసిన కొడిమ్యాల సింగిల్ విండో చైర్మెన్ రాజా నర్సింగ రావు, సర్పంచ్‌ల ఫోరం అద్యక్షులు కృష్ణరావు, వైస్ ఎంపిపి పర్లపల్లి ప్రసాద్, సెక్రటరి శేఖర్, కారో చారి ఉపసర్పంచ్ నర్సయ్య వార్డు సభ్యులు తెరాస మండల ఉపాద్యాక్షులు రొడ్డ శరత్, తెరాస నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే సుందరమైన మున్సిపాలిటిగా మెట్‌పల్లిని తీర్చిదిద్దుతా

### -ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలోనే సుందరమైన మున్సిపాలిటిగా మెట్‌పల్లి మున్సిపాలిటిని తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. మంగళవారం పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద, బస్‌డిపో వద్ద రెండు జంక్షన్‌ల ఏర్పాటుకై పనుల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ రవితో కలిసి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు.. ఇట్టి నిర్మాణాలను మెట్‌పల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.ఒక కోటి 11లక్షలతో నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెలే ్య మాట్లాడుతూ మెట్‌పల్లి పట్టణానికి సుందర పనుల నిమిత్తం మంజూరైన ఒక కోటి 11లక్షలతో రెండు జంక్షన్‌లను త్వరితగతిన పూర్తి



చేసి మున్సిపాలిటిని రాష్ట్రంలోనే సుందరమైన మున్సిపాలిటిగా తీర్చిదిద్దడమే తన ఉద్దేశ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పట్టణ ప్రజల సహకారంతో అత్యధిక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని నూతన పెన్షన్లు మంజూరు అయ్యాయని వాటిని త్వరలోనే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రాని వారు మరల అన్‌లైన్‌లో దరఖాసు్త చేసుకోవాలన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మరల మున్సిపల్ ఆదికారులకు ఆధార్ కార్డు చూపి ఆన్‌లైన్‌లో ఉందా లేదా తెలసుకోవాలన్నారు. అలాగే ఖాదీ స్థలంలో వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు త్వరగా పూర్తవు తాయన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత లేకుండా త్వర త్వరగా పనులు పూర్తి చేయాలని జిల్లాలో అందమైన జంక్షన్ మెట్‌పల్లి మున్సిపాలిటిలో ఉన్న జంక్షన్‌లకే పేరు తేవాలని ఆధికారులను కోరారు. వెల్లుల్ల రోడ్ నూతన స్థలంలో మార్కెట్‌ను పరిశీలించిన అనంతరం మార్కెట్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆధికారులకు సూచించారు. ఆడిషనల్ కలెక్టర్ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, ఆర్డీఒ వినోద్‌కుమార్, డిఎస్పి రవీంధర్‌రెడ్డి, సిఐ శ్రీనివాస్, కమీషనర్ సమ్మయ్య, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, డిఈ రాజ్‌కుమార్, కౌన్సిలర్ కొమొరెడ్డి జ్యోతి శ్రీనివాస్, మన్నెఖాన్, కిషోర్, గంగాధర్, పురుషోత్తం, మర్రి పోచయ్య, యామ రాజయ్య, బుచ్చిరెడ్డి, మహేష్, శేఖర్, నాయకులు జావిద్, నవాబ్‌లు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయి

### -టీఆర్ఎస్ పార్టీకి బినామీ పొన్నం ప్రభాకర్
### - కేసీఆర్‌కు బానిస.. టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు
### -బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

మానకొండూర్, ప్రభాతవార్త:

టీఆర్ఎస్ పార్టీకి కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ బినామీగా పనిచేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో బీజేపీ ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, వారి కుటుంబ సభ్యులకు టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణారావు బానిసగా పనిచేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిన బీజేపీని చూసి టీఆర్ఎస్ ప్రభుత్వం ఓర్వలేక పోతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి బానిసలుగా పనిచేస్తున్న రామకృష్ణారావు, టీఆర్ఎస్ పార్టీకి బినామీగా పనిచేస్తున్న పొన్నం ప్రభాకర్ బండి సంజయ్ ని విమర్శించడం సిగ్గుచేటన్నారు. బండి సంజయ్ చాటుగా చెప్పులు ఎవరివి మోయడం లేదని, బీహార్ వారసులుగా మీలాగా గులాంగిరి చేయడం లేదనే విషయం గుర్తు పెట్టుకుని మాట్లాడితే మంచిదన్నారు. టీఆర్ఎస్ నేతల్లా అడ్డగోలు అక్ర మార్జన, తప్పుడు వ్యవహారాలతో, చట్టవ్య తిరేకంగా బండి సంజయ్‌పై కేసులు నమోదు కాలేదని, ప్రభుత్వ వ్యతిరేక, ప్రజా శ్రేయస్సు పోరాటా లతోనే బండి సంజయ్‌పై కేసులు ఉన్నాయనే విషయం టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు గుర్తు పెట్టుకొని మాట్లాడితే మంచిదని హితవు పలికారు.బండి సంజయ్ కుమార్ తన పరిధిలో పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తున్నారని, రాష్ట్ర అధ్యక్షునిగా తెలంగాణ ప్రాంత అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకువెళ్లి పరిష్కారం కొరకు కృషి



చేశారని తెలిపారు. సీఎం కేసీఆర్ ను జైల్లో గది సిద్ధంగా ఉంది అంటే, టీఆర్ఎస్‌కు మద్ధతుగా కాంగ్రేస్ ఆందోళన చేయడం ఏంటో అర్థం కాలేదన్నారు. టీఆర్ఎస్ కాంగ్రేస్ దోస్తానా ఏంటో దీన్ని బట్టి అర్థమ వుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి టీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గట్టిగా మాట్లాడలేని పొన్నం ప్రభాకర్ కు బండి సంజయ్ ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ టీఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తూ ప్రజల గుండెల్లో నిలిచారని తెలిపారు. టీఆర్ఎస్, కాంగ్రేస్ పార్టీ నేతలు మరోసారి బీజేపీ ని విమర్శిస్తే ఊరుకునేదిలేదని గంగాడి కృష్ణారెడ్డి హెచ్చ రించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సహకార సంఘాన్ని సందర్శించిన ఉన్నతాధికారులు

చొప్పదండి ప్రబాతవార్త:



పట్టణంలోని భారతదేశ వివిధ రాష్ట్రాల నుండి రాష్ట్ర సహాకార బ్యాంక్ ఉన్నతా ధికారుల బృందం చొప్పదండి సహకార సంఘాన్ని సంద ర్శించారు. ఈ సందర్శనలో బాగంగా సంఘ కార్యకలపాల గురించి అడిగి తెల్సుకున్నారు. కెడిసిసిబి సిఇఒ సత్యనారాయణ పిడిసి రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ, పాక్స్ కంప్యూటరీకరణ, నాబార్డు, తమ డిసిసిబి బ్యాంక్ ద్వారా ఇస్తున్న రుణాలగురించి వివరించారు. పిఎసిఎస్ సిఇఒ కల్లెం తిరుపతిరెడ్డి సంఘం అభివృద్ధి గురించి రైతులకు ఇస్తున్న రుణాల గురించి ఎరువులు ఫెస్టిసైడ్స్ పెట్రోల్ పంప్, గోదాముల మొదలగు వ్యాపారాల గురించివివరించారు. అద్యక్షులు వెల్మ మల్లారెడ్డి మాట్లాడుతూ సంఘం ద్వారా రైతులకు కావల్సిన అన్ని అవసరాలను తీరుస్తున్నామని స్వల్పకాలిక దీర్ఘ కాలిక రుణాలు సకాలంలో ఇస్తున్నామని, రుణం పొందిన ప్రతి రైతుకు సంఘం ద్వారా నాలుగు లక్షల ప్రమాదబీమా కల్పిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాబార్డు డిజిఎమ్ రవీంద్రప్రసాద్, వివిధ రాష్ట్రాల సహాకార బ్యాంక్ అధికారులు జిల్ల నాబార్డు డిడిఎమ్అనంత్, టిఎస్‌సిఎబి అదికారులు సంఘంపాలక వర్గ సభ్యులు గుర్రం ఆనందరెడ్డి, లంబు రాజిరెడ్డి, నాంపెల్లి మల్లయ్య, బండారి కొమురయ్య, దుర్గం పద్మ, గుర్రం సునంద, సిబ్బంది పాల్గొన్నారు.

## నరేంద్రమోడి దిష్టిబొమ్మ దగ్దం

చొప్పదండి ప్రబాతవార్త:



పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నరేంద్రమోడి దిష్టిబొమ్మ దగ్ధంచేసిన టిఆర్ఎస్ నాయకులు ఈసందర్భంగా వారు మాట్లడుతూ దళితులపై చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా నరేంద్రమోడి క్షమాపన చెప్పాలని దళితులతో చెలగటమాడితే తగిన బుద్ధి చెప్తామని అన్నారు. బిజెపి పార్టీకి మొదటి నుండి దళితులపై వివక్ష ఉన్నదని ఈ సందర్బంగా అది బయటపడిందని కాని దళితులు బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్బంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం ఆరవ వార్డు కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు, టిఆర్ఎస్ ఎస్సీ సెల్‌మండల అద్యక్షులు కల్లపల్లి లక్ష్మణ్, ముద్దం కుమార్, మాల మహానాడు మండల అద్యక్షులు గొల్ల గట్టయ్య, మార్కెట్ కమిటి డైరెక్టర్ భక్తు కుమార్, టిఆర్ఎస్ మండల ఇంచార్జీ బొడిగె నరేష్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తోడేటి డెవిడ్, కల్లెపెల్లి కనుకయ్య, స్వామి, దుర్గం గంగాధర్, దీకొండ రమేష్, కడారి వెంకటేష్, భక్తు కుమార్, జెడి చంద్రయ్య, రామానుజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఆర్ఎంకు వినతి పత్రం అందజేత

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:



కొత్తపల్లి బస్టాండ్‌లో ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపాలని మంగళవారం ఆర్టీసీ ఆర్ఎంకు కాంగ్రెస్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కొత్తపల్లి (హ) ఇంతకు ముందు గ్రామ పంచాయితీగా ఉండేదని, ఇప్పుడు మున్సిపాలిటీగా, మండలంగా ఏర్పడిందని తెలిపారు. కొత్తపల్లి పట్టణం నుండి చాలా మంది వ్యాపారులు, చేనేత కార్మికులు, ఉద్యోగస్థులు, విద్యార్థులు, నిజామాబాద్, హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్ళి వస్తు ఉంటారని, కొత్తపల్లిలో ఎక్స్‌ప్రెస్ బస్సులు స్టాఫ్ లేనందున చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులు దృష్ట్యా ఎక్స్‌ప్రెస్ బస్సులను కొత్తపల్లి (హ) పట్టణంలో స్టాఫ్ ఏర్పాటు చేసి అట్టి ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపగలరని ఆర్టీసీ అధికారులను కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీనివాస్, దుబ్బాసి కుమార్, జేరిపోతుల వాసు, ఎర్రం కనకారెడ్డి, సంగెం మునిందర్ ఉన్నారు.

## విద్యార్థులచే మట్టి వినాయక ప్రతిమలు తయారి

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:




మండలం నగునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వినాయక చవితి సందర్భంగా ఆర్ట్ ఉపాధ్యాయుడు అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులచే మట్టి వినాయక ప్రతిమలు తయారు చేయించారు. ఈ సందర్భంగా ఆర్ట్ ఉపాధ్యాయుడు అశోక్ మాట్లాడుతూ.... పర్యావరణానికి హానీ చేసే ప్లాస్టర్ ఆఫ్ పారీస్ ప్రతిమలు ఉపయోగించవద్దని విద్యార్థులు తెలిపారు. అలాగే వినాయక మంటపాల దగ్గర విగ్రహాల నిమజ్జనం సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. విద్యార్థులు వారి వారి ఇళ్ళలో మట్టి ప్రతిమలే పూజించాలని కోరారు. అనంతరం వినాయక చవితి చరిత్ర, వృత్తాంతము పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అనసూయ, షమీమ్ నాజ్, ఆదయ్య, సరస్వతి, శాంతమ్మ, ఎం. శ్రీనివాస్, పి. శ్రీనివాస్, పోతన శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## హరీష్ కుటుంబానికి అండగా ఉంటాం

**- ఎమ్మెల్యే రసమయి**

శంకరపట్నం, ప్రభాత వార్త:



ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ముంజ హరీష్ కుటుంబానికి అండగా ఉండి, ప్రభుత్వం నుండి సహాయం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని మానకొండూరు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక రథసారధి చైర్మన్ రసమయి బాలకిషన్ హరీష్ కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... శంకరపట్నం మండలం అంబాలపూర్ గ్రామానికి చెందిన ముంజ హరీష్ పెద్దపల్లి జిల్లా రామగుండం కర్మాగారంలో ఉద్యోగం కోసం దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోయి కమాన్‌పూర్ మండలంలో వ్యవసాయ బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం చాలా బాధాకరమని, బాధిత కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి ప్రభుత్వం నుండి సహాయం అందించినందుకు పెద్దపల్లి జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో సెల్‌ఫోన్‌లో మాట్లాడి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి సహాయం అందించేందుకు న్యాయం చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గాండ్ల తిరుపతి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్, నాయకులు సతీష్ రెడ్డి, వెంకటేశం, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేకుర్తిలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:



స్థానిక రేకుర్తి 18వ డివిజన్ మున్సిపల్ కార్యాలయంలో డివిజన్ ప్రజలకు కార్పొరేటర్ సుధగోని మాధవి - కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మట్టితో చేసిన వినాయక విగ్రహాలను చెరువుల్లో, నదుల్లో నిమజ్జనం చేయడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చున్నారు. మట్టి అంటే పవిత్రం అని అలాంటి మట్టితోనే గణపయ్యను తయారు చేసి పూజించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాలు పర్యావరణానికి ఎక్కువగా హానీ కరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు, జవాన్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మున్సిపల్ సాధారణ సమావేశం

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:



మంగళవారం కొత్తపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ యొక్క సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు ప్రతిపాదించిన పనులు సానిటేషన్ వ్యవస్థ మెరుగుపడుచుకునుటకు, పట్టణంలోని అన్ని వార్డులలో ఫాగింగ్ చేయుటకు, నీటి సరఫరా గురించి ఇతర అన్ని విషయాలు చర్చించడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు పట్టణంలో ఉన్న పనులను వెంటనే ప్రారంభించాలని కమీషనర్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వాసాల రమేష్, జేరిపోతుల మొండయ్య, జేరిపోతుల అంజలి, మానుపాటి వేణుగోపాల్, గున్నాల విజయ రమేష్, ఎస్‌కె నాజియా బాబా, స్వర్గం వజ్రా దేవి నర్సయ్య, గండు రాంబాబు, వేముల కవిత శేఖర్, కో ఆప్షన్ నెంబర్ ఎండి. ఫక్రుద్దీన్, ఎస్‌కె షహనాజ్, మునవర్ ఖాన్, కట్ట మమత సుధాకర్, చిట్టిపల్లి ప్రభాకర్, మున్సిపల్ కమీషనర్ వేణుమాధవ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## దళితుల పట్ల పెరుగుతున్న వివక్షకు నిరసనగా టిఆర్ఎస్ నాయకుల ధర్నా

పెగడపల్లి- ప్రభాతవార్త :



గుజరాత్ రాష్ట్రంలో దళితుల పట్ల పెరుగుతున్న వివక్షకు నిరసనగా మండల కేంద్రంలో టిఆర్ఎస్ నాయకులు మంగళవారం ధర్నాతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇరుగురాల ఆనందం మాట్లాడుతూ బారతదేశ ప్రధాని నరేంద్ర మోడి సొంత రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను అపేందుకు బిజెపి, ప్రధాన మంత్రి మోడి నాయకత్వానికి వ్యతిరేకంగా దళితులు ఉద్యమానికి సిద్దపడుతున్నారన్నారు. రానున్న రోజులలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడమే ధ్యేయంగా దళిత నాయకులు పని చేస్తారన్నారు. బిజెపి పాలించిన ఎనిమిది సంవత్సరాల నుండి దళితుల అబివృద్ధి కోసం పని చేసిన ధాఖలే లేవన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, రైతుబంధు మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, నాయకులు గోలి సురేంధర్ రెడ్డి, మాదారాపు కర్ణాకర్ రావు, మేరుగు శ్రీనివాస్, అన్నెమల్ల కాంతయ్య, గొర్రె ప్రశాంత్, ఆరెల్లి లక్ష్మీరాజం, ఇరుగురాల అజేయ్, జేరిపోతుల శ్రీనివాస్, రౌట్ల లచ్చయ్య, మోదుంపల్లి అంజిబాబు, రాజు అంజనేయులు, నగావత్ తిరుపతి నాయక్, ఉప్పులంచ లక్ష్మన్, గాజుల రాకేష్, మడిగల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులనే పూజించాలి

**- మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక**

హుజూరాబాద్, ఆగష్టు 30, ప్రభాతవార్త :



మట్టి వినాయకులనే మండపాలలో ప్రతిష్ఠించి పూజించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. మంగళవారం పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్లాస్టర్ అఫ్ ప్యారీస్‌తో తయారు చేసిన వినాయక ప్రతిమలను నిమజ్జనం చేయడం వలన నీరు కాలుష్యం అవుతుందని ఆమె తెలిపారు. మట్టి వినాయకులను ప్రతిష్ఠించి వాతావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు తాళ్ళపల్లి శ్రీనివాస్, కళ్ళపల్లి రమాదేవి, నాయకులు బాపురావు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా మాచర్ల రాజు

హుజూరాబాద్, ఆగష్టు 30, ప్రభాతవార్త :



హుజూరాబాద్ మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా పట్టణానికి మాచర్ల రాజుగౌడ్ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర సలహాదారు కేదార్‌రెడ్డి తెలిపారు. స్థానిక టిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర సలహాదారు కేదార్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు సిరి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందు, మండల గౌరవ సలహదారు అయిత రాజేందర్‌ల అధ్వర్యంలో ఈ ఎన్నికలను నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా ఎండి యాకూబ్ అలీ, కోశాధికారిగా తలకొక్కుల హరిప్రసాద్, ఉపాధ్యక్షులుగా భాషా, బోయిన రాజేష్, కొయ్యడ శ్రీశైలం, సహాయ కార్యదర్శులుగా దూలం చిరంజీవి, హర్షిని రమేష్, సభ్యులు భిక్షపతి, రసూల్, సంపత్‌లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

## మట్టి గణపతిలతో పర్యావరణాన్ని రక్షిద్దాం

కోనరావుపేట,ప్రభాతవార్త



వినాయకులను ప్రతిష్ఠించడంలో మట్టిగణపతిలకు ప్రాముఖ్యతనిచ్చి పర్యావరణాన్ని రక్షిద్దామని సర్పంచ్ కదిరే శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో ఎర్త్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రాముఖ్యత పై ప్రాథమిక విద్యార్థులతో పాఠశాల నుంచి గ్రామ పంచాయతీ అవగహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ మట్టి గణపతిలను పూజించడంతో పర్యావరణాన్ని కాపాడడంతో పాటు ప్లాస్టిక్‌కు నిర్మూలించినట్లు అవుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు మట్టి గణపతులను పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే విద్యార్థులకు సమ దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దొంతరవేణి శ్రీనివాస్, హెచ్ఎం సంతోష్, ఉపాధ్యాయులు జంగిటి రాజు, సుభాష్‌రెడ్డి, ఎర్త్‌ఫౌండేషన్ ప్రతినిధులు రమ్య, మైఖేల్, విద్యార్థులు ఉన్నారు.

## విద్యార్థులకు టై, బెల్ట్ పంపిణీ

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండల ధర్మారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు అందజేశారు. మంగళవారం పాఠశాలలో అవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ వైస్ చైర్మన్ దంపతులు పొన్నం భవాని-తిరుపతిలు 1వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులు టై, బెల్ట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఎన్గల్ ప్రభుత్వ పాఠశాలలో మట్టి గణపతుల తయారు

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని విద్యార్థులు మంగళవారం మట్టి గణపతులను తయారు చేశారు. ప్రధానోపాధ్యాయులు లకావత్ లాక్యా విద్యార్థులకు వినాయక చవితి పండుగ ప్రాధాన్యత తెలుపుతూ పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా ఉండాలంటే రసాయనిక పదార్థాలు ప్లాస్టిక్ పదార్థాలతో తయారు చేసిన గణపతి విగ్రహాలను కాకుండా మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయులు మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వంగ తిరుపతి, జ్యోతి, సుమలత, దీపిక విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

తంగళపల్లి, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని



అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు అయ్యన్నగారి హరికృష్ణారెడ్డి అన్నారు. తంగళపల్లి మండలం చిన్నలింగాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎస్ విధానం ఉద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. సెప్టెంబర్ 1న విద్రోహ దినంగా పాటిస్తూ హైదరాబాద్‌లో బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఎస్‌టిఈఏ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్ర అంజన్‌రెడ్డి, నర్సయ్య, రవిచంద్ర, ఆంజనేయులు, పావని తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అంతర్జాతీయ వేడుకలు గ్రంథం ఆవిష్కరణ

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:



లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి రచించి జాతీయ అంతర్జాతీయ వేడుకలు గ్రంథం ప్రతి ఒక్క గ్రంథాలయంలోనే కాకుండా అన్ని వర్గాలు, వయస్సులు కలిగిన ప్రతి ఒక్క వ్యక్తి ఉండాల్సిన అరుదైన పుస్తకమని శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఆచార్య సంకసాల మల్లేష్ అన్నారు. మంగళవారం తెలంగాణ తెలుగు బాషా సంరక్షణ సంఘం, లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ శాతవాహన, లీడ్ ఇండియా నేషనల్ క్లబ్‌లు సంయుక్తంగా కరీంనగర్‌లో నిర్వహించిన పుస్తకావిష్కరణ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పాల్గొని మాట్లాడారు. 412 పేజీల గ్రంథాన్ని తీసుకురావలంలో రచయిత మధుసూధన్‌రెడ్డి పడిన శ్రమ అనిర్వచనీయమని, బహుముఖ ప్రజ్ఞ కనబర్చిన అరుదైన ఆదర్శవంతమైన వ్యక్తిగా నిలిచాడన్నారు. పుస్తకావిష్కరణలో పాల్గొనాల్సిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ ఢిల్లీ నుంచి ఆన్‌లైన్ వీడియ ద్వారా మాట్లాడుతూ బుర్ర మధుసూధన్‌రెడ్డి ఎంతో శ్రమకోర్చి ప్రజా ప్రయోజన గ్రంథం తీసుకువచ్చారారు. పుస్తకాన్ని కుటుంబ సభ్యులకు అంకితం చేయగా బుర్ర జలజారెడ్డి స్వీకరించారు. కార్యక్రమంలో ప్రత్యేక అతిథి ఈద శంకర్‌రెడ్డి, ఆత్మీయ అతిథి అల్పోర్స్ సంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి, లయన్ సింగమరాజు, మనోహరాచారి, బొమ్మకంటి కిషన్, దయాకర్ తదితరులున్నారు.

## కొనసాగుతున్న వీఆర్ఏల సమ్మె

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండల వీఆర్ఏ జేఏసి చైర్మన్ భైరుమల్ల తిరుపతి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వీఆర్ఏల నిరవధిక సమ్మె 37వ రోజుకు చేరుకుంది. నిరవధిక సమ్మెలో భాగంగా 37వ రోజు వీఆర్ఏలు శాంతియుతంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. గత 37 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి న్యాయమైన హామీ రాలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ జేఏసి కోచైర్మన్ పంజాల జనార్ధన్, ప్రధాన కార్యదర్శులు భైరుమల్ల సంపత్, ముద్రబోయిన రవికుమార్, కోశాధికారులు దర్గుల మధుకర్, కోడం పోచమ్మ, సమన్వయకర్తలు భోగం విష్ణువర్ధన్, చదువు విక్రమ్‌రెడ్డి, కనుమల్ల మల్లయ్య, ధార కౌసల్య, ఎమ్‌డి సర్వర్, మాదాసు రమ, గూడెపు కవిత, నేరెళ్ల అనూష, పర్లపల్లి కనుకయ్య, గుత్తికొండ లింగయ్య, మైలగాని సారయ్య, గుత్తికొండ సంపత్, మీనుగు సదానందం, చింత కొమురయ్య, కర్రె రమేష్, చర్లపల్లి కవిత, పెనుకుల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల మల్లయ్యకు నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



హుజూరాబాద్ శాసన సభ్యులు ఈటెల రాజేందర్ తండ్రి ఈటెల మల్లయ్య ఇటీవల మృతి చెందగా మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు కమలాపూర్‌లో ఈటెల రాజేందర్‌ను కలసి ఈటెల మల్లయ్య చిత్ర పటానికి పూలమాల వేసి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వర్కుటి మధన్‌రావు, గడ్డి శ్రీనివాస్, వంగ రామకృష్ణ, అరెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల ఏర్పాటులో నిబంధనలు పాటించాల్సిందే

### సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ దాస సుధాకర్

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల కేంద్రంతో బాటు వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేయబోయే వినాయక మండపాల నిర్వాహకులు జిల్లా పోలీస్ శాఖ ఆదేశాల మేరకు కనీస నిబంధనలు పాటించాలని, ఆన్‌లైన్ నమోదు తప్పని సరిగా చేయించాలని సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ దాస సుధాకర్ మంగళవారం రోజున ఒక ప్రకటనలో కోరారు. ఎస్సై మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద, విగ్రహ ప్రతిష్ట రోజు, నిమజ్జనం రోజు పూర్తిగా డీజేలు నిషేధం, మండపాల విద్యుత్ సౌకర్యం సంబంధిత శాఖ నుండి అనుమతి తప్పనిసరి, ఆన్‌లైన్ అయిన ధరఖాస్తులు క్యూఆర్ కోడ్ కనిపించేలా మండపాల వద్ద డిస్ప్లే చేయ్యాలి, గణేష్ నవరాత్రులు ముగిసే వరకు ఎలాంటి సంఘటనలు జరిగినా ఆయా మండపాల నిర్వాహకులదే పూర్తి బాధ్యతతో బాటుగా ఏదైనా అత్యవసరం అయితే చిగురుమామిడి పోలీస్‌లను సంప్రదించాలని ఎస్సై దాస సుధాకర్ కోరుతున్నారు.

## మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:

లయన్స్ క్లబ్ ఆఫ్ భగత్‌నగర్ ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్‌లోని భగత్‌నగర్‌లో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మొగులోజు సత్యాచారి, ప్రధాన కార్యదర్శి పండుగ నాగరాజు, కోశాధికారి శీలం సత్తయ్య, డిసిఎస్ చీకోటి శ్రీనివాస్ గాంధీ, ఉపాధ్యక్షుడు కె. ప్రభాకర్‌రెడ్డి, పిఆర్‌వో గీకురు ఆంజనేయులు, సాగర్‌రావు తదితరులున్నారు.

## వినాయక చవితిని శాంతి యుతంగా నిర్వహించుకోవాలి

### - ఎస్ఐ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల ప్రజలు వినాయక చవితిని శాంతి యుతంగా నిర్వహించు కోవాలని ఎస్ఐ కె. శేఖర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... ఈనెల 31 నుండి భక్తిశ్రద్ధలతో జరుపుకునే వినాయక చవితి వేడుకల సందర్భంగా మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కరోనా కేసులు వెలుగు చూస్తున్నందున గణేష్ మండపాల వద్ద కోవిడ్ నిబంధనలు పాటించేలా నిర్వాహకులు చర్యలు చేపట్టాలన్నారు. దర్శనానికి వచ్చే భక్తులు మాస్కులు ధరించి సామాజిక దూరం పాటించేలా అవగాహన కల్పించాలని, గణేష్ మండపాల నిర్వాహకులు ముందుగా పోలీస్ స్టేషన్‌లో ఉత్సవ సమితి పేరు, నిర్వాహకుల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. గణేష్ మండపాల వద్ద గాని నిమజ్జనం డిజేలకు అనుమతి లేదని, నిబంధనలకు లోబడి తక్కువ శబ్దం గల రెండు బాక్సులను అనుమతితో ఏర్పాటు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మండపాల వద్ద ఏర్పాటు చేసే కరెంటు వైర్లు, కరెంటు బల్బుల విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకుంటూ షాక్ తగలకుండా అదే విధంగా వర్షాకాలం అయినందున వర్షం నీరు వల్ల షార్ట్ సర్క్యూట్ అయ్యి ఎలాంటి ప్రమాదం జరగకుండా కూడా నిర్వాహకులే చూసుకోవాలని అన్నారు.ముఖ్యంగా జూదం నిర్వహిస్తే సంబంధిత మండపాల నిర్వహకులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ వేడుకలు నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## మల్లిగడ్డలో పౌరహక్కుల దినోత్సవం

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం మల్లిగడ్డలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఎంపిడివో రవీందర్, ఉపతహసీల్దార్ గోపాల్ కుల వివక్షతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎవరైనా అంటరానితనాన్ని ప్రదర్శిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇదిలా ఉండగా గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సివిల్ రైట్స్ డే కార్యక్రమానికి సంబంధించి సమాచారాన్ని అధికారులు తమకు తెలపలేదని సర్పంచ్ నేతికుంట జలపతి వాపోయారు. అధికారులు ఇకముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌కు ఫోకస్ లైట్లు బహుకరణ

### అందించిన ఎస్ఎంసీ చైర్మన్ అరుణ్‌కుమార్

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్ ఎస్ఎంసీ చైర్మన్ పూదరి అరుణ్‌కుమార్ ఔదార్యంతో మోడల్ స్కూల్ గేటు వద్ద నిత్యం చీకటిగా ఉన్నదని భావించి తన స్వంత ఖర్చుతో రెండు ఫోకస్ లైట్లు, కేబుల్‌తో సహా దాదాపు ఇరవై వేల రూపాయల విలువ గల సామాగ్రిని చైర్మన్ అరుణ్‌కుమార్ స్కూల్ ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్‌కు అందజేశారు. తమ పాఠశాలకు ఫోకస్ లైట్లను వితరణ చేసిన అరుణ్‌కుమార్‌ను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది అభినందించారు. స్కూల్ రక్షణ నిమిత్తం తాను ఫోకస్ లైట్లను అందజేశానని, భవిష్యత్‌లో విద్యార్థుల సౌకర్యార్థం మరిన్ని సేవల్ని అందించటానికి తాను సిద్ధంగా ఉన్నట్లు చైర్మన్ తెలిపారు.

# యువత క్రీడలను ఫ్యాషన్‌గా కాకుండా కేరియర్‌గా మార్చుకోవాలి

**- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండలంలోని మోహినికుంట గ్రామంలో సర్పంచ్ కల్వకుంట్ల వనజ గోపాల్‌రావు ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ, వాలీబాల్ పోటీల ఫైనల్ మ్యాచ్‌లలో గెలుపొందిన టీమ్స్‌కి జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్దే ప్రజాప్రతినిధులతో కలిసి బహుమతులు అందజేశారు. విజేతలుగా వాలీబాల్‌లో ప్రథమ బహుమతి సిరిసిల్ల పోలీసు టీమ్, ద్వితీయ బహుమతి గంభీరావుపేట టీమ్‌లు నిలువగా, కబడ్డీలో ప్రథమ బహుమతి చెక్కపల్లి టీం, ద్వితీయ బహుమతి అనుపురం టీంలు నిలిచాయి. విజేతలకు ప్రథమ బహుమతిగా 15 వేల రూపాయల నగదుతో పాటు కప్పును బహూకరించగా, ద్వితీయ బహుమతిగా 10 వేల రూపాయల నగదుతో పాటు కప్పును బహూకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏ ఆటలోనైనా గెలుపు, ఓటమి అనేది సహజమని చివరి వరకు పోరాడాలన్నారు. ప్రతిఒక్కరిలో టీమ్ స్పిరిట్ ఉండాలని అప్పుడే విజయం మన చెంతకి చేరుతుందని అన్నారు. యువత క్రీడలను ఫ్యాషన్‌గా కాకుండా కెరియర్‌గా మార్చుకోవాలన్నారు. నిరుద్యోగ యువతకు పోలీసు రిక్రూట్మెంట్‌లో కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా భవిష్యత్తులో రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తాం అన్నారు. ఇక్కడకి వచి ్చన క్రీడాకారులు మంచి ప్రతిభ చూపించారన్నారు. భవిష్యత్తులో సీనియర్ రాష్ట్ర స్థాయి పోటీలలో ఆడాలన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా చదువు, క్రీడలపై దృష్టిసారించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృడత్వానికి దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ ఉపేందర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ గుండం నర్స య్య, సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, మాజీ జిల్లా కోఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, అక్కరాజు శ్రీనివాస్, డాక్టర్ చింతోజు శంకర్, ప్రజాప్రతినిధులు, ప్రజలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సెంటిమెంట్ జిల్లాకు కెసిఆర్ చేసిందేమిటి?

**- బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే మృత్యుంజయం**



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** కరీంనగర్‌ను సెంటిమెంట్‌గా భావించే ముఖ్యమంత్రి కెసిఆర్ జిల్లాకు చేసిందేమీ లేదని బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే మృత్యుంజయం మండిపడ్డారు. మంగళవారం కరీంనగర్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వం అనేక చిక్కుల్లో ఉందన్నారు. లిక్కర్ ఆరోపణలు, ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజావ్యతిరేకత కప్పి పుచ్చుకోవడానికి రోజుకో నాటకం ఆడుతున్నారని విమర్శించారు. లోగడ కరీంనగర్ జిల్లాకు ఉన్న గుర్తింపును లేకుండా చేసి గొప్పగా చెప్పుకోవడానికి ఏమీ మిగిల్చలేదన్నారు, పెద్దపల్లి సభలో కెసిఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని, ఆయన మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చి కనీసం ఒకటో తారీకు ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితిలో కెసిఆర్ ప్రభుత్వం ఉందన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి ఆ బురదను బిజెపికి అంటగట్టాలనుకోవడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో వాసుదేవరెడ్డి, ప్రభాకర్, కృష్ణ, లోకేష్, కళ్యాణ్, మధు, దుబాల శ్రీనివాస్, కార్పోరేటర్లు శ్రీనివాస్, రవి, దుర్శేటి అనూప్, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి కుమార్, నవీన్ తదితరులున్నారు.

# పోలిటికల్ టూరిస్టులతో అభివృద్ధి సాధ్యం కాదు : ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

**- కవిత జోలికి వస్తే ఖబర్దార్**



**కోరుట్ల, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రానికి వస్తున్న బీజేపీ పోలిటికల్ టూరిస్టులతో రాష్ట్రం అభివృద్ధి సాధ్యం కాదని కోరుట్ల ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని ఎమె ్మల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలు 28రాష్ట్రాల్లో ఎక్కడా లేవని, కేసీఆర్‌ను చూసి బీజేపీ నాయకులు భయపడుతున్నారన్నారు. టీఆర్ఎస్ పార్టీలో కేంద్ర ప్రభుత్వానికి ముప్పు వాటిల్లుతుందని భయపడుతూ ఈడీ, సీబీఐలతో దాడులు చేయిస్తున్నారన్నారు. ఢిల్లీ నుండి పెద్ద పెద్ద లీడర్లు రాష్ట్రానికి వచ్చి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిడుతున్నారే తప్పా.. రాష్ట్రానికి ఏం చేస్తామో చెప్పడం లేదన్నారు. బీజేపీ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ రంగాలను ప్రైవేట్ రంగాలను మారుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు చట్టాలతో రైతులు కౌలు రైతులుగా మారే అవకాశం ఉందన్నారు. మాజీ ఎంపీ, ఎమె ్మల్సీ కవితపై అవనసరపు కేసులు వేస్తే ఖబర్దారని హెచ్చరించారు. కవిత ఇంటిపై దాడులు చేయించడం హేయమైన చర్యలన్నారు. ప్రజల మేలు కోసం బీజేపీ అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే స్వాగతిస్తామన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో బీజేపీని ఇంటికి పంపిస్తామని హెచ్చరించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఉన్న విగ్రహాలను రహదారి మధ్యలో ఏర్పాటు చేసి వాటికి వాటర్ ఫౌంటేన్ ఏర్పాటు చేసేందుకు అందరు సహకరించాలని కోరారు. కోరుట్ల నియోజకవర్గంలో కొత్త వారికి పెన్షన్‌లుమంజూరయ్యాయన్నారు. కోరుట్ల మున్సి పల్ పరిధిలో కొత్తగా 1515పెన్షన్‌లు, మెట్‌పల్లి మున్సిపాలిటీలో 1043పెన్షన్‌లు, కోరుట్ల మండలంలో 1488పెన్షన్‌లు, మల్లాపూర్ మండలంలో 1851పెన్షన్‌లు, ఇబ్రహీంపట్నం మండలంలో 1164పెన్షన్‌లు, మెట్‌పల్లి మండలంలో 1332పెన్షన్‌లు మంజూరయ్యాయన్నారు. కోరుట్ల నియోజకవర ్గంలో మొత్త కొత్తగా 8393పెన్షన్‌లు మంజూరీ కాగా పాత పెన ్షన్‌లు 68వేల 564పెన్షన్‌లున్నాయని మొత్తం 76వేల 957పెన్షన్‌లు మంజూరయ్యాయని సూచించారు. అనంతరం ఇటీవల ఫోటోగ్రఫీలో ప్రతిభ కనబర్చిన ఫోటోగ్రాఫర్ చలిగంటి వినోద్‌కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు అన్న ం అనీల్, దారిశెట్టి రాజేష్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, ఎంపీపీ తోట నారాయణ, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్‌లతో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ 1లో మట్టి విగ్రహాల పంపిణీ



**గోదావరిఖని, ప్రభాతవార్త:** వినాయక చవితి సందర్భంగా ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో జిఎం కల్వల నారాయణ చేతుల మీదుగా మంగళవారం మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలనే ప్రతీ ఒక్కరూ వినియోగించాలని ఈ సందర్భంగా జిఎం సూచించారు. కార్యక్రమంలో అధికారులు రాంమోహన్, సిహెచ్.లక్ష్మినారాయణ, ప్రవీణ్, ఆంజనేయప్రసాద్, ప్రభాకర్, రాజం, బాలసుబ్రహ్మాణం, వీరారెడ్డి, సలీం, నరేన్ చక్రవర్తి, శ్రావణ్ కుమార్ తదితరులున్నారు.

# మత విద్వేషాలు రెచ్చగొట్టొద్దు

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** కుల, మతాల మధ్య చిచ్చు పెడుతూ ప్రజల మధ్య విభజనలు సృష్టిస్తూ రాష్ట్రంలో బిజెపి పార్టీ ఓట్ల రాజకీయం చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి ఆరోపించారు. మంగళవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో జోన్ కమిటి సమావేశం బాసిర సంపత్ రావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరై వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజా సమస్యలు ఏ మాత్రం పట్టించుకోకుండా కేవలం మత విద్వేషాలు రెచ్చగొట్టడమే బిజెపి పార్టీ పనిగా పెట్టుకుందన్నారు. సమాజానికి అవసరం లేని వ్యాఖ్యనాలు చేస్తూ ప్రజలను రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. అన్నదమ్ములా కలిసి ఉన్న హిందూ, ముస్లీంలను విడగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. విద్యుత్ సవరణ చట్టం 2022 కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిందని అది అమలు అయితే రైతాంగానికి పెద్ద దెబ్బ అని, పేద, బడుగు, బలహీన వర్గాలకు ఉచిత విద్యుత్‌ను రాదన్నారు. కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోని, రాష్ట్రానికి రావాల్సి న నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాట తప్పిందన్నారు. స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు అమలు చేయకుండా రైతులను మోసం చేసిందన్నారు. జన్‌ధన్ ఖాతాలు ప్రారంభించిన అందులో నల్ల డబ్బు తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి లక్షల్లో రూపాయలు జమ చేస్తామని ప్రగల్బాలు పలికారన్నారు. దేశంలో 700 పరిశ్రమలు మూతపడ్డాయని దీనికి కారణం మోదీ ఆర్థిక విధానాలే అన్నారు. రాబోయే కాలంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యం కావాల్సి న అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చినహామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు అర్హులైన ప్రతి నిరుపేదకు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. పోలీస్ మైనింగ్ రెవెన్యూ అధికారులు ఇసుక అక్రమ రవాణాదారులతో కుమ్మకై ఈ ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తున్నారన్నారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టాల్సి న అధికారులే చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా మూడు శాఖలు సమన్వయంతో పనిచేసి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. జమ్మికుంట పట్టణంలో విచ్చలవిడిగా నిషేదిత గుట్కా అమ్మకాలు జోరుగా సాగుతున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంలో అంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. రాబోయే కాలంలో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై సిపిఎం పార్టీ రాజీలేని పోరాటాలు జరుపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ కమిటి కార్యదర్శి శీలం అశోక్, జోన్ కమిటి సభ్యులు కొప్పుల శంకర్ చెల్పూరి రాములు, జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, తిప్పరబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గుజరాత్ ఘటనపై ప్రధాని మోదీ దిష్టి బొమ్మ దహనం

**వెల్గటూర్, ప్రబాతవార్తః**

గుజరాత్ రాష్ట్రం బొటాద్ జిల్లా లింబాదియాలో 10 రోజుల క్రితం ఆలయంలోకి దళిత మహిళలు రాకుండా ఓ అగ్రవర్ణానికి చెందిన మహిళా అడ్డుకోవడమే కాకుండా,ఆ గ్రామంలోని దళితులపై సామాజిక బహిష్కరణ విదించారు.ఈ ఘటనకు నిరసనగా మంగళవారం వెల్గటూర్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించి ప్రధాని మోది దిష్టిబొమ్మను దహనం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ భారత ప్రదాని మోడి స్వంత రాష్ట్రంలో దళితులుపై కుల వివక్ష,దాడులు బిజెపి పాలనకు నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ అద్యక్షుడు సింహాచలం జగన్,ఎంపిపి కునమల్ల లక్ష్మి గంగయ్య,జడ్పిటిసి బి.సుదారాణి రామస్వామి,మూగల సత్యం,కొప్పుల సురేష్,తిరుమల చారి,పడిదాం వెంకటేష్,చుంచు మల్లేష్,గుండా జగదీశ్వర్,రంగు తిరుపతి,సుధాకర్ రావు,జానీ తదితరులు పాల్గొన్నారు.



# మతోన్మాద శక్తులను తరిమికొడతాం

**– విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటం**

**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి**




**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** తరగతి గదుల్లో మత విద్వేషాలు రెచ్చగొడుతూ విద్యార్థుల మధ్య చిచ్చు పెడుతున్న మతోన్మాద శక్తులను తరిమికొడతామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి అన్నారు. మంగళవారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండోసారి బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా విధానాల్లో మార్పుల పేరుతో విద్యాలయాల్లో కాషాయీకరణ, ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. నూతన విద్యావిధానం 2020 పేరుతో కేంద్ర ప్రభుత్వం బడావ్యాపారులైన ఆదానీ, అంబానీలకు యూనివర్సిటీలను కట్టబెట్టాలని ప్రయత్నిస్తోందని, ఫలితంగా విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదముందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో విద్యకు 10 శాతం నిధులు కేటాయించకుండా సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి 3 వేల కోట్లు కేటాయించి విద్యకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఏడాదికి 2 వేల కోట్ల ఉద్యోగాలిస్తామన్న మోడీ ప్రభుత్వం ఊసే ఎత్తడం లేదన్నారు. ప్రైవేట్ యూనివర్సిటీలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీలను దేశంలో నిర్వీర్యం చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కెజి నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని ప్రగల్బాలు పలికి అమలు చేయడంలో విఫలమయ్యిందన్నారు. యూనివర్సిటీలకు 100 కోట్లు కేటాయించాలని, పెరిగిన నిత్యావసర ధరలకనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు రెండు వేల రూపాయల మెస్ చార్జీలు పెంచాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్యాలయాల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజుల నియంత్రణ చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. క్షేత్రస్థాయి నుంచి విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఏఐఎస్ఎఫ్‌లో అనేక పదవుల్లో చేసిన పనికి గుర్తింపుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర నాయకత్వానికి మణికంఠ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయనకు జిల్లా నాయకత్వం గజమాల శాలువాతో సత్కరించారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మచ్చ రమేష్, ఉపాధ్యక్షులు మామిడిపల్లి హేమంత్ కుమార్, కొంకటి ప్రశాంత్, సహాయ కార్యదర్శులు రామారావు, వెంకటేష్, కేశబోయిన రాము, నాయకులు సందీప్‌రెడ్డి, అంబ్రీష్, కిరణ్, ప్రకాశ్, సాయి తదితరులున్నారు.

# దేశానికే ఆదర్శంగా తెలంగాణ సంక్షేమ పథకాలు

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



**రామడుగు, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని శానగర్ గ్రామంలోని లక్ష్మిగార్డెన్స్‌లో ఆసరా పెన్షన్ లబ్దిదారుల గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సంధర్బంగా పెన్షన్ లబ్దిదారుల ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు చేనేత కార్మికుల ఆకలిచావులు, అన్నదాతలు ఆత్మహత్యలు విద్యుత్ కోతలు తీవ్రంగా ఉండేవని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి తెలంగాణలో లేదన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు అమలు చేయడం లేదన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ జిల్లాకు చేసిందేమీ లేదన్నారు. 24 గంలు నియోజకవర్గ పరిధిలోనే ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని తెలిపారు. సభ అనంతరం లబ్దిదారులతో కలిసి ఎమ్మెల్యే బోజనం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి కవిత, జడ్పీటీసి మార్కొండ లక్ష్మి, రాష్ట్ర నాయకులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, టిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, ఎంపిడివో మల్హోత్రా, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యదర్శులు, ప్రజలు, నాయకులు తదితరులున్నారు.

# బడుగు బలహీన వర్గాలకు సిపిఐ అండ

**- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్**



**రామడుగు, ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్ అన్నారు. సెప్టెంబర్ 4 నుంచి 7 వరకు శంషాబాద్‌లో జరిగే సిపిఐ రాష్ట్ర 3 వ మహాసభలను జయప్రదం చేయాలని సృజన్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం రామడుగు మండల కేంద్రంలో రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సంధర్బంగా సృజన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర పాలకవర్గాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై , ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. బహిరంగ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి రాజా, జాతీయ నాయకులు నారాయణ, అతుల్ కుమార్, అంజన్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. 5,6,7 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన పార్టీ ప్రతినిధులతో సభ ఉంటుందని తెలిపారు. భవిష్యత్ పోరాటాలకు కార్యచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. సిపిఐ మండల కార్యదర్శి గొడిశల తిరుపతి గౌడ్, సహాయ కార్యదర్శి వేముల మల్లేషం, ఎగుర్ల కనుకయ్య, మచ్చ రమేష్, మల్లేష్, కొండ మల్లేషం, కచ్చు ఐలయ్య తదితరులున్నారు.

# ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాట విడుదల



**రామడుగు, ప్రభాతవార్త:** చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌పై ఉన్న అభిమానంతో దుబాయ్‌లో ఉండే రంగశాయిపల్లి గ్రామానికి చెందిన చిలుముల రమేశ్ రూపొందించిన పాటను మంగళవారం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తన నివాసంలో విడుదల చేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ తనపై ఎంతో అభిమానంతో గల్ఫ్‌లో యువసేన స్థాపించి అక్కడ చొప్పదండి నియోజకవర్గ ప్రజలు ఏ ఆపదలో ఉన్నా ఆదుకుంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అధ్యక్షుడు చిలుముల రమేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అభిమానులు, ఇండియాలో ఉన్న గల్ఫ్ కార్మికులు నర్సింహునిపేట సర్పంచ్ బాబుస్వామి, నందగిరి సర్పంచ్ రాకేష్, ఆరెల్లి రమేష్, మర్రిగడ్డ మల్లేషం, బండపెల్లి అంజయ్య, నెల్లి రవి, చిలుముల అభి, బడుగు ప్రేమ్‌సాగర్, జోగు అజయ్, టిఆర్ఎస్ నాయకులు ఆరెల్లి లక్ష్మిరాజం, పూడూరి మల్లేషం, అన్నారపు కనకయ్య తదితరులున్నారు.

# అల్ఫోర్స్‌లో మట్టి గణపతి అవగాహన సదస్సు



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** నగరంలోని వావిలాలపల్లిలో గల అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్‌నెక్ట్స్‌లో వేద మంత్రాల మధ్య మట్టి గణపతి, వినాయక చవితి విశిష్టతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పూలతో అలంకరించిన మట్టి గణపతికి పూజలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణే ప్రధాన విధిగా భావించి మట్టి గణపతి దేవుడుని పూజించాలని కోరారు. అనంతరం వేడుకల్లో విద్యార్థుల నృత్యాలు అలరించాయి. 150 మంది విద్యార్థులు వివిధ దేవతామూర్తుల రూపాల్లో విచ్చేసి భక్తి వాతవారణాన్ని రెట్టింపు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులున్నారు.

# బ్లూబెల్స్‌లో వినాయక చవితి వేడుకలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో మంగళవారం వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. వినాయక చవితి విశిష్టతను, విఘ్నేశ్వరుని జీవిత చరిత్రను విద్యార్థులందరికీ వివరించారు. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు పిల్లల మీద ఉండి అందరూ బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని వేడుకున్నారు. మట్టి వినాయకులనే పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలతో జరిగే అనర్ధాలను వివరించారు. విద్యార్థులు పేపర్‌తో ఉపాధ్యాయులు తయారు చేని వినాయక మాస్కులను ధరించి అలరించారు. ప్రిన్సిపాల్ శ్రీ జంగ సునీత మనోహర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

# బిర్లా స్కూల్‌లో తెలుగు మలయాళ సంస్కృతి సమ్మేళనం




**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** గణేష్ చతుర్థిని పురస్కరించుకుని నగరంలోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన పండుగ వేడుకలు ఆద్యంతం ఆహ్లాదభరితంగా అట్టహాసంగా జరిగాయి. గణేషునికి సంబంధించిన నాటకాల ప్రదర్శన, పాటలతో విద్యార్థులు అలరించారు. అదే విధంగా కేరల ప్రజల ప్రధాన పండుగ ఓనంను ఉపాధ్యాయులు జరుపుకున్నారు. కేరళ ప్రజల సాంప్రదాయ వస్త్రాలను ధరించి, నృత్య ప్రదర్శన చేసి ఉపాధ్యాయ బృందం అబ్బురపరిచారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ బబిత విశ్వనాథన్, విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# జిల్లా సివిల్ సప్లై మేనేజర్‌కు సమాచార కమీషన్ నోటీసులు

**- సెప్టెంబర్ 1న విచారణకు హాజరుకావాలని ఆదేశాలు**



**మంథని - ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా సివిల్‌సప్లై మేనేజర్ సెప్టెంబర్ 1వ తేదీన రాష్ట్ర సమాచార కమీషన్ ఎదుట స్వయంగా హాజరుకావాలని కమీషన్ ఆదేశాలు జారీ చేసినట్లు ఫిర్యాదు దారుడు డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ తెలిపారు. వివరాలు ఈవిధంగా ఉన్నాయి. మంథని సివిల్ సప్లై గోదాంలోని వివరాలు అదేవిదంగా స్టేజీ2 కాంట్రాక్టర్‌కు సంబంధించిన వివరాలు డీలర్లకు రవాణా చేసిన ట్రక్‌షీట్లు, వేబిల్లు వివరాలు 6నెలల పాటు మంథని సివిల్ సప్లైగోదాం నుండి రవాణా జరిగిన సిసి కెమెరాల పుటేజీ వివరాలను ఇవ్వాలని 2022 ఫిబ్రవరి17న పెద్దపల్లి జిల్లా సివిల్ సప్లై కార్యాలయంలో సమాచార అధికారికి ధరఖాస్తు చేసుకోగా సకాలంలో స్పందించకుండా అసంపూర్తిగా సమాచారం ఇచ్చారని ఆయన తెలిపారు. దీనిపై 2022 మార్చి 22న జిల్లా సివిల్ సప్లై మేనేజర్‌కు అప్పీలు చేయటం జరిగిందని అక్కడి నుండి కూడ పూర్తి సమాచారం ఇవ్వకపోవటంతో రాష్ట్ర కమీషన్‌ను ఆశ్రయించినట్లు ఆయన తెలిపారు. కాగా సకాలంలో కమీషన్ స్పందించి నోటీసులు జారీ చేయటం పట్ల సతీష్ కమీషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఎస్ఎఫ్ఐ అధ్యయన యాత్ర

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ అధ్యయన యాత్ర చేపట్టడం జరిగిందని అది ముస్తాబాద్‌కు చేరుకుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్ అన్నారు. ఈ యాత్ర ఐదు రోజుల పాటు 13 మండలాల్లోని అన్ని విద్యాసంస్థలు తిరుగుతూ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని యాత్ర అనంతరం ఛలో కలెక్టర్ కార్యక్రమం చేపట్టి సమస్యల పరిష్కారం దిశగా ముందుకు వెళుతుందని తెలిపారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్ మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పోరాటం చేయడంలో ఎస్ఎఫ్ఐ ఎప్పుడూ ముందుంటుందని విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యమైన భోజనం అందించాలని, హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ ఛార్జీలు పెంచి గురుకులాలకు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఎంఈవో పోస్టులను భర్తీ చేయాలని, అదేవిధంగా మన ఊరు మన బడి కార్యక్రమంలో అన్ని పాఠశాలలను చేర్చి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని తదితర డిమాండ్లతో సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బాధవేణి రాము, సొల్లు సాయి, జిల్లా కమిటీ సభ్యులు రాహుల్, అభిషేక్, పాల్గొన్నారు.



## దళిత సంఘాల ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**ధర్మపురి, ప్రభాతవార్త :**
గుజరాత్ రాష్ట్రంలో దళిత మహిళపై జరుగుతున్న అరాచకాలకు నిరసనగా ధర్మపురి మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యురాలు బత్తిని అరుణ మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలో లింబాదియా గ్రామంలో దళిత మహిళను ఆలయానికి రాకుండా అగ్ర కులస్తులు అడ్డగించడం బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినప్పటికీ సామాజిక అసమానతలు పట్టి పీడిస్తున్నాయని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం దళితుల పట్ల కుట్రపూరితంగానే ఇలాంటి చర్యలకు పాల్పడడం జరుగుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు తరాల్ల కార్తీక్, ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మణ్, మల్లయ్య, శ్రీకాంత్, మాల మహానాడు నాయకులు చంద్రయ్య, విజయలక్ష్మి, అశోక్ పాల్గొన్నారు.



## మట్టి వినాయకులను పూజిద్దాం... పర్యావరణాన్ని కాపాడుదాం

**- ఎంపీపీ పడగల మానస**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ వినాయక చవితి సందర్భంగా పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో మట్టి వినాయకులను తంగళపల్లికి పంపించిన నేపథ్యంలో వినాయక ప్రతిమలను ఎంపీపీ పడగల మానస, స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజించి ప్రతిఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలన్నారు. మట్టి వినాయకులను పంపించిన వినోద్ కుమార్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడగల మానస రాజు, సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, ఎంపీటీసీ కోడి అంతయ్య, తెరాస మండల అధ్యక్షుడు గజబీంకార్ రాజన్న, తెరాస టౌన్ ప్రెసిడెంట్ బండి జగన్, యూత్ అధ్యక్షుడు ఎగుర్ల కనకరాజు, మహిళా నాయకురాలు సంధ్యారాణి, మండల ఆర్గనైజేషన్ కార్యదర్శి నేరెళ్ల అనిల్‌గౌడ్, సీనియర్ నాయకులు వెంగళ రమేష్, యూత్ కార్యదర్శి బండారి మల్లికార్జున్, టౌన్ ఉపాధ్యక్షులు ఒగ్గు లింగం, భీమని అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## మట్టి వినాయకుడినే ప్రతి ఒక్కరూ పూజించి పర్యావరణాన్ని కాపాడాలి

**- కరస్పాండెంట్ మందాడి భాస్కర్‌రెడ్డి**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
సిరిసిల్ల పట్టణంలోని విజ్ఞాన వర్ధిని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు మట్టి వినాయకుని ప్రతిమలు తయారు చేసి వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ సహజసిద్ధమైన మట్టితో చేసిన గణేశ్ ప్రతిమలు పర్యావరణానికి మంచిదని ప్రజలందరూ వాటినే ప్రతిష్టించి పూజించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లింబాద్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వినాయక విగ్రహాల ప్రతిష్టించేందుకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

**- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు**

**- ఎస్ఐ శేఖర్**

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :** వినాయక విగ్రహాలు ప్రతిష్టించేందుకు పోలీసుశాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ అప్లికేషన్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఎల్లారెడ్డిపేట ఎస్ఐ శేఖర్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల్లో గణేష్ మంటపాలు ఏర్పాటు చేసేవారు పోలీసుశాఖ ఏర్పాటు చేసిన ఆన్‌లైన అప్లికేషన్‌లో వివరాలు నమోదు చేయించుకొని ముందస్తు సమాచారం పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన తర్వాత పోలీసు క్లియరెన్స్ పొందాల్సిన అవసరం ఉందన్నారు. ఏదైనా కంప్యూటర్ లేదా మొబైల్‌నందు అప్లై చేసుకోవాలని, దీనికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. నమోదు అనేది కేవలం మండపం నిర్వహణ, సమాచారం కొరకు మాత్రమే అన్నారు. అదేవిధంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పోలీసుశాఖ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.



## చింతామణి తండాలో పౌరహక్కుల దినోత్సవం

**రుద్రంగి, ప్రభాతవార్త :**
రుద్రంగి మండలం చింతామణి తండాలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లయ్య కుల వివక్షతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎవరైనా అంటరాని తనాన్ని ప్రదర్శిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు మంగిలాల్, డిప్యూటీ తహసీల్దార్ మల్లయ్య, ఎంపీఎస్‌వో గణేష్, ఏఈవో విజయ్, సిఆర్‌పి శ్రీవాణి, ఫారెస్ట్ బీట్ అధికారి చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి సురేష్, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :**
ఎల్లారెడ్డిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాల ఆవశ్యకతను తెలియజేస్తూ మంగళవారం మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేయబడిన వినాయక విగ్రహాలు పర్యావరణానికి హాని కలగజేస్తాయని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పయ్యావుల రామచంద్రం, జోన్ చైర్మన్ నంది కిషన్, లయన్స్ క్లబ్ బాధ్యులు బోయిని మహదేవ్, వనం ఎల్లయ్య, పెంజర్ల రవి, రావుల ముత్యంరెడ్డి, రావుల మల్లారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మట్టి గణేశ్ ప్రతిమలు పర్యావరణానికి శ్రేయస్కరం

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లిలోని శుభోదయం పాఠశాలలో విద్యార్థులు మట్టి వినాయకుని ప్రతిమలు తయారు చేసి వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సహజసిద్ధమైన మట్టితో చేసిన గణేశ్ ప్రతిమలు పర్యావరణానికి మంచిదని ప్రజలందరూ వాటినే ప్రతిష్టించి పూజించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లింగారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేకు ఏటిఎం కార్డుల్లా 'రియల్' వ్యాపారులు

**వెయ్యి కోట్ల డిఎంఎఫ్‌టి నిధులు వెనక్కి తెప్పించాలి**

**సీఎం పర్యటనతో 12 కోట్ల ప్రజాధనం వృధా**

**మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి ఏటిఎం కార్డుల మాదిరిగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆరోపించారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నివాఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పెద్దపల్లి నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి వచ్చిన సిఎం కెసిఆర్, పెద్దపల్లి ప్రజలకు ఎలాంటి హామీలు ఇవ్వకుండా వెనుదిరగడం ప్రజల మనోభవాలు దెబ్బతీసే విధంగా ఉందన్నారు. సిఎం కెసిఆర్‌పై మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు మండిపడ్డారు. సీఎం కెసిఆర్ పర్యటనతో సుమారు 12 కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగమయ్యాయని తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు సంబందించిన డిఎంఎఫ్‌టి నిధులు సుమారు 1000 కోట్ల ఇతర జిల్లాలకు మళ్లించారని, పెద్దపల్లి నియోజకవర్గంలోని మున్సిపాలిటీలకు కేవలం కోటి రూపాయల చొప్పున ఇవ్వడం ప్రజలను అవమాన పర్చడమేనన్నారు. పెద్దపల్లి జిల్లాకు సంబంధించిన నిధులు ఎత్తుకెళ్లినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే అభ్యంతరం తెలుపకపోవడం వారి అసమర్ధతకు నిదర్శనమన్నారు. 9 సంవత్సరాల పాలనలో ఒక కాలువ నిర్మాణం కూడా జరగలేదన్నారు. ఇక్కడి గోదావరి నీళ్లను తరలించి పంటలను ఎండబెట్టారన్నారు. ఎమ్మెల్యే కాంట్రాక్టర్ అవతారమెత్తి సర్పంచుల పొట్టగొడుతున్నారని మండిపడ్డారు. ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగుల విషయంలో జిల్లా మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే చందర్‌లు మోసపోయిన బాధితులకు న్యాయం చేయాలని, ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ వైస్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, కౌన్సిలర్ తూముల సుభాష్, తుల మనోహర్‌రావు, మస్రత్, గన్నమనేని తిరుపతిరావు, ఎండి సర్వర్, మసూద్, ఫిరోజ్ ఖాన్, దొడ్డుపల్లి జగదీష్ తదిదతరులున్నారు.



## అవినీతిలో కూరుకుపోయిన కెసిఆర్ ప్రభుత్వం

**సభలతో రూ.కోట్ల ప్రజాధనం వృధా**

**బిజెపి నేత రాజన్న పటేల్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రజల సంక్షేమాన్ని పక్కనపెట్టి బిజెపిని విమర్శించడానికే ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రాధాన్యమిస్తున్నాడని బిజెపి నేత వేల్పుల రాజన్న పటేల్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దపల్లిలో అధికారిక కార్యక్రమాలకు ప్రజాధనాన్ని వినియోగించడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రుణమాఫీ ప్రకటన వెలువడు తుందని రైతులు, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తాడనుకొని నిరుద్యోగులు, కొత్తగా వరాలేమైనా ప్రకటిస్తారని కెసిఆర్ వైపు ప్రజలు ఎదురు చూసారన్నారు. కానీ వారి ఆశలపై నీళ్లు చల్లి వెళ్లిపోయాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవిత కేసులో పీకల్లోతు కూరుకుపోయిందని, కెసిఆర్ అవినీతిని సైతం బహిర్గతం చేసి చట్టపరమైన చర్యలు తీసుకునే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. మతతత్వ ఎంఐఎం పార్టీతో అంటుకాగుతూ మతతత్వం గురించి మాట్లాడడాన్ని ఆయన విజ్ఞతకే వలిస్తున్నామని ఎద్దేవా చేశారు. సమావేశంలో నాయకులు మంథెన కృష్ణ, సాగర్ గౌడ్, కట్టగోని సాయిచరణ్, నరేష్, తదిదతరులున్నారు.



## సంక్షేమ హాస్టళ్లలో పుట్టగొడుగుల్లా సమస్యలు

**త్రాగునీరు అందించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలో సమస్యలు పుట్టగొడుగుల్లా ఉన్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ స్టాలిన్ అన్నారు. గత వారం రోజులుగా పెద్దపల్లి జిల్లా కేంద్రానికి దగ్గరలోని పెద్దకల్వలో గల ప్రభుత్వ బిసి మహిళ వసతి గృహంలో త్రాగునీరు లేక అవస్థలు పడుతున్నారంటూ వాపోయారు. హాస్టల్‌ను సందర్శించిన అనంతరం విద్యార్థులకు మంచినీళ్ల అందించారు. ఈ సంధర్బంగా స్టాలిన్ మాట్లాడుతూ త్రాగునీరు, మరుగు దొడ్ల వంటి సమస్యలు హాస్టల్‌లో ఉన్నాయని, వార్డెన్ పట్టించుకోవడం లేదని, విధ్యార్థినిలు తమతో వారి బాధను తెలియజేసారి, వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.




## చదరంగంలో ఆరితేరిన అక్షర విద్యార్థి శ్రీశౌనక్‌చందా

తిమ్మాపూర్, ప్రభాతవార్త:

చదరంగంలో చిన్ననాటి నుండి ఎంతో ఆసక్తి కనబరుస్తున్న కరీంనగర్ కు చెందిన శ్రీశౌనక్‌చందాను తల్లిదండ్రులైనటువంటి అపూర్వప్రసాద్‌చందాలు ప్రోత్సహిస్తూ క్కటి అనూఫ్ దగ్గర మొదట శిక్షణ పొందాడు. ఆతర్వాత తన ఆసక్తిని చూసి హైదరాబాద్‌కు చెందిన రామరాజు నరహరి కోచ్ దగ్గర ప్రొఫెషనల్ కోచింగ్ ప్రారంభించారు. గత మూడు రోజులుగా హైదరాబాద్‌లో జరిగిన ఏకాగ్ర ఆలిండియా యు-1600 ఫైడ్ రేటిడ్ టోర్నమెంట్లో తెలంగాణ నుండి యు-11లో మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ప్రస్తుతం తనకి ఆల్ ఇండియా ఇంటర్నేషనల్ క్లాసికల్ రేటింగ్ 143, రాపిడ్ రేటింగ్ 1252లో కొనసాగుతున్నందుకు ప్రధానోపాధ్యాయురాలైన జి.కామేశ్వరి అభినందించారు. అక్షర అంతర్జాతీయ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న శ్రీశౌనక్‌చందాను విద్యార్థులు అందరు అభినందిస్తున్నారు.





## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్, ప్రభాతవార్త:

తిమ్మాపూర్ మండలం రేణిగుంటా గ్రామానికి చెందిన లోకిని వసంతకు మంజూరైన ముఖ్యమంత్రి సహానిధి చెక్కు రూ.58000వేల రూపాయల చెక్కును మంగళవారం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఎలుక ఆంజనేయులు, పారునంది జలపతి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజించి పర్యవరణాన్ని కాపాడుదాం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పర్యవరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షుడు బోయినిపెల్లి వినోద్ కుమార్ అందజేసిన విగ్రహాలను మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యవరణ పరిరక్షణకు ప్యారిస్ విగ్రహాలను వాడకుండా మట్టితో తయరు చేసిన విగ్రహాలను పూజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుండ్లపెల్లి నీరజ, అరుణ, పద్మ, నాయకులు జిందం చక్రపాణి, అడ్డగట్ల మురళి టిపిఎస్ అన్సారి తదితరులు పాల్గొన్నారు.

**శివలయంలో మట్టి వినాయకుడిని విగ్రహాల పంపిణి..**

శివనగర్ శివలయంలో మట్టి వినాయకుడి విగ్రహాలను మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ పంపిణి చేశారు.

## కనీస వేతనాలు అమలు చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం రమణ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు, నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 21వేల రుపాయల అమలు చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సి ఏరియర్స్ చెల్లించాలని, పిఎఫ్ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లరెడ్డి, మూషం రమేష్, బాలయ్య, శంకర్, నర్సయ్య, భారత్మ, తదితరులు పాల్గొన్నారు.



## మాజి సర్పంచ్ అత్మహత్య

వీర్నపల్లి ప్రభాతవార్త :

వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామం మాజి సర్పంచ్ గోగుల రమేష్ అత్మహత్య యత్ననికి పాల్పడాడు. స్థానికుల వివరాల ప్రకారం కంచర్ల గ్రామ శివారులో ఐదు ఎకరాల పోడు భూమిలో పత్తి సాగు చేసుకుంటున్న గోగుల రమేష్ ని పారెస్ట్ అధికారులు వేధింపులకు గురి చేయడంతో పంట పొలాల్లో మంగళవారం పత్తి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడడంతో స్థానికులు గమనించి అపస్మాక స్థితిలో ఉన్న రమేష్‌ను ఎల్లారెడ్డిపేట ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. 20 సంవత్సరాలు భూమిని సాగు చేసుకుంటు కుటుంబాన్ని పోషిస్తున్నాడని పేర్కొన్నారు.



# పాఠశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్



ఆదిలాబాద్, ప్రభాతవార్త

బాలికలను అన్ని రంగాల్లో ముందుచడానికి ఉపాధ్యాయులే వారికి సహకరించి ఆడపిల్లను ఉన్నత శిఖరాలను అధిరోపించే విధంగా విద్యను బోధించాలని అడిషనల్ కలెక్టర్ రిజ్వాన్ భాష అన్నారు. తలమడుగు మండలంలోని సాయిలింగి గ్రామంలో కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా అడిషనల్ కలెక్టర్ సందర్శించారు. అనంతరం విద్యార్థులను అడిగి పలు సమస్యలను తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రేగతి పోచ్చన్న, తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీఓ రామాకాంత్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సువర్ణ, డాక్టర్ వంశీ కృష్ణ, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఆదిలాబాద్ వార్త



## కళ్యాణ లక్ష్మితో పేదల కుటుంబాల్లో వెలుగులు

- ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్

ఉట్నూర్, ప్రభాతవార్త

ఉట్నూర్ మండల ఎంపీడీఓ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదల కుటుంబాల్లో కళ్యాణలక్ష్మి పథకంతో కొత్త వెలుగులు విరజిమ్మేల చేశారని కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## ప్రకృతి బాగుండాలంటే మట్టి వినాయకులు ఉండాల్సిందే.

ఆదిలాబాద్, ప్రభాతవార్త

గణేష్ ఉత్సవాల్లో భాగంగా తలమడుగు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం ప్రజలకు కావాల్సిన విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించి ప్యాస్టరస్పలిస్ వినాయకుల వల్ల ప్రకృతికి హాని కలుగుతుందని, ఆ విధంగా కాకుండా ప్రకృతిని కాపాడే విధంగా మట్టి గణపతులను స్వయంగా తయారు చేయాలని ఉపాధ్యాయులు కోరగా, పాఠశాల విద్యార్థులు స్వయంగా వారి చేతులతో మట్టి వినాయకుడిని తయారు చేసి వినాయకుడిపై ఉన్న భక్తిని ఆ విధంగా విద్యార్థులు చూపించారు. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిని మట్టి వినాయకులు పెట్టడం వల్ల ఎటువంటి హాని కలగకుండా మంచి పర్యావరణాన్ని పెంపొందించే అవకాశాలు ఉన్నాయని, ప్రధానోపాధ్యాయులు అన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్, ఉపాధ్యాయులు వినోద్‌రెడ్డి, మురళీధర్, రాజేందర్, సుమలత, నగేష్, చైనత్య ఉన్నారు.

## వ్యవసాయంపై అవగాహన

నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలోని బుగ్గారం, సావర్గాం గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి భాష్కర్ రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణ కోసం లింగా ఆకర్షక బుట్టల ఏర్పాటు, రసం పీల్చే పురుగుల నివారణకు పసుపు రంగు జిగురు అట్ట పెట్టల ఏర్పాటు ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వ్యవసాయాధికారి రైతు గులాబీ రంగు పురుగుపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జైపాల్, రైతులు పాల్గొన్నారు.





## పాఠశాల ఎస్ఎంసి సమావేశం

పెంచికల్‌పేట్, ప్రభాతవార్త

పెంచికల్‌పేట్ జడ్పీఎస్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు భాను ప్రకాష్ ఆధ్వర్యంలో పిటిఏ అండ్ ఎస్ఎంపి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాలలో వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు నూతనంగా ప్రవేశపెట్టిన ఇంగ్లీష్ మీడియం, మన ఊరు మనబడి కార్యక్రమం, యూనిఫాం, భోజనం, విద్యార్థుల చదువుల గురించి ఈ సమావేశంలో చర్చించారు. సబ్జెక్టుల వారిగా విద్యార్థుల యొక్క రోజువారి హాజరును తల్లిదండ్రులకు వివరించారు. పాఠశాల నూతన కమిటి చైర్మన్‌గా సారంపల్లి పోశన్న, సభ్యులుగా గుమ్మడి లచ్చయ్య, గోలేటి పార్వతి, డోకె శ్రీలతలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దూగుంట రాజన్న, పాఠశాల మాజీ చైర్మన్‌లు మల్లేష్, రామగిరి నాందేవ్, ఉపాధ్యాయులు యాదగిరి, నగేష్, శ్రీధర్, భారతి, సుజాత పాల్గొన్నారు.



కంటి పరీక్ష చేస్తున్న వైద్యుడు

## ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

కాగజ్‌నగర్, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్‌కేర్ ఆసుపత్రిలో మంగళవారం ప్రజా బంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 26 మందికి కంటి పరీక్షలు చేయగా అందులో 9 మందికి ఆపరేషన్‌లు అవసరమని వారికి విడదల వారిగా ఆపరేషన్‌లు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా ప్రతీ మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ అద్యక్షుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు.

## గోశాల నిర్మించి పశువులకు సేవ చేస్తున్న రాంపూర్ గ్రామవాసి

జైనథ్, ప్రభాతవార్త

మండలంలోని రాంపూర్ గ్రామంలో ఎర్రా మాధవరావు లలిత దంపతులు, గత 20 ఏళ్లుగా గోసేవ చేస్తూ 4 ఎకరాల్లో భారీ స్థాయిలో గోశాల నిర్వహిస్తున్నారన్నారు. 100 ఆవులతో ప్రారంభించి నేటి వరకు 500కుపైగా ఆవులు, 100 కోడెలు, 75 వరకు దూడెలతో గోశాలను అభివృద్ధి చేశారు. గోశాల నిర్వహణ కోసం ఏటా లక్షల రూపాయల ఖర్చు అవుతున్నా.. వ్యయానికి వెకకాడకుండా గోసేవను కొనసాగిస్తున్నారు. ఆవు పాలని చంటి పిల్లలకు, ఆస్పత్రులకు ఉచితంగా అందిస్తున్నారు. ఆవుల మధ్య ఉంటే తమకు ఆనందం, ఆరోగ్యం రెండూ దక్కుతున్నాయని అంటున్నారు.




## బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలి

సిరికొండ, ప్రభాతవార్త

బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జలందర్ రెడ్డి డిమాండ్ చేశారు. యూనియన్ సభ్యత్వ నమోదులో భాగంగా మంగళవారం సిరికొండ, ఇచ్చోడ మండలాలల్లో వివిధ పాఠశాలలను సందర్శించారు.అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చంద్రకిరణ్‌రెడ్డి, సిరికొండ గౌరవ అధ్యక్షులు రాదకృష్ణరెడ్డి, అధ్యాపకులు భూమయ్య, ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

## ఘనంగా బాహు సాటే జయంతి

ఉట్నూర్, ప్రభాతవార్త

భారతీయ సాహిత్య సామ్రాట్ లోక్ సాహిరీ అన్నా బహు సాటే 102వ జయంతి కార్యక్రమం ఉట్నూర్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖా న్యామ్ నాయక్, వెడ్మ బొజ్జుపటేల్, పెందూర్ ప్రభాకర్, పుర్కా బాపురావు పాల్గొన్నారు. అన్నా బహు సాటే కమిటీ వారు మాట్లాడుతూ అన్నా బాహు సాటే ఆగస్టు 1, 1920వ మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లా వాటేగా గ్రామంలో ఒక పేద మాన్ మాదిగ కుటుంబంలో జన్మించారు.ఈ కార్యక్రమంలో అన్నా బాహుసాటే కమిటీ రాజకీయ నాయకులు, అధ్యక్షులు గాడెకర్ సంజీవ్, బిరుదుల లాజర్, అశోక్, కొమ్ము బాబురావు, లింగంపల్లి చంద్రయ్య, కోరండ్ల శంకర్ పాల్గొన్నారు.



## మావోయిస్టుల మాయలో పడి..

# జీవితాలు నాశనం చేసుకోవద్దు

**- జిల్లా ఎస్పీ ప్రవీణ్‌కుమార్**

ఖానాపూర్‌రూరల్,ప్రభాతవార్త



మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలోని యువతీ, యువకులు మావోయిస్టుల మాయలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పి సిహెచ్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కడం మండలంలోని గండిగోపాల్ పూర్, గండి గూడెం, కట్టకింద గూడం, మిద్ద్య చింతల్ , ఉడుంపూర్ గిరిజన ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విశ్వసనీయ సమాచారం ప్రకారం ఇటీవల ఈ గిరిజన ప్రాంతాల్లో మావోయిస్టులు సంచరిస్తున్నట్లు తెలిసిందని, కావున యువతీ యువకులు మావోయిస్టు/తీవ్రవాద కార్యకలాపాలకు దోహదపపి తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఈ ప్రాంతంలో మావోయిస్టు దళ సభ్యులు దకలికలు ఉన్నట్లు దృష్టికి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు, ఆదివాసి ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ఇప్పుడిప్పుడే అభివృద్ధి బాటలో దూసుకుపోతున్న నిర్మల్ జిల్లాలో మావోయిస్టుల విప్లవ రాజకీయాలకు, హింసాపూరిత కార్యక్రమాలకు తావులేదు. గతంలో అనుభవించిన చెడు జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకొని ఆదిలోనే మావోయిస్టుల ఆగడాలకు ఉనికికి అడ్డుకట్ట వేయాలని అన్నారు. ప్రజలకు ఏ సమస్యల ఉన్న ప్రభుత్వం, పోలీసుల ద్వారా పరిష్కరించుకోవాలని, గ్రామస్థులు ఎస్పీకి పలు సమస్యలు విన్నవించారు. పోలీసులు మీకోసం కార్యక్రం ద్వారా జిల్లాలో గిరిజన ప్రాంతాల్లో ఎన్నో సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మీ ప్రాంత సమస్యలు జిల్లా పాలనాధికారితో చర్చించి, పరసర్పర సహకారంతో సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేశారు. అపరిచిత వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీస్‌స్టేషన్‌లో తెలియజేయాలని లేదా డయల్ 100కి కాల్ చేసి తెలియజేయాలని కోరారు. వివరాలు తెలిపిన వారి వివరాలను రహస్యంగా ఉంచబడతాయని మరియు వారికి తగిన బహుమతి ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆయా ప్రాంతాల పాఠశాల చిన్న పిల్లలకు బిస్కెట్లు , చాక్లెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పి జీవన్‌రెడ్డి, సీఐ అజయ్‌బాబు, ఎస్ఐ రాజేష్, సర్పంచ్ పటేల్స్ గ్రామస్థులు, యువకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**- ఎమ్మెల్యే రేఖాశ్యామ్‌నాయక్**

ఖానాపూర్‌రూరల్,ప్రభాతవార్త

ఖానాపూర్ మున్సిపాలిటిలో జరిగిన కార్యవర్గ సమావేశానికి ఎమ్మెల్యే అజ్మీర రేఖ శ్యామ్‌నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటి అభివీద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నూతనంగా అన్ని వార్డులలతో 13.50 కోట్లతో సీసీ రోడ్డులు మరియు డ్రైనేజి అలాగే పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి కేసిఆర్ మరియు మంత్రి వర్యులు కేటిఆర్ మంజూరు చేసినందకుఉ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావానలి సూచించారు. అంతకు ముందు పట్టణ కేంద్రంలో ఇరిగేషన్ భవనానికి 15 లక్షల రూపాయలతో నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యకమ్రంలో మండల ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు

# మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కాగజ్‌నగర్ వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు మట్టి వినాయక ప్రతిమలను విద్యార్థును పంపిణి చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డి. లక్ష్మినర్సింహం మాట్లాడుతూ మన భారతదేశంలో ప్రతి పండుగ వెనకా ఓ మహోన్నత లక్ష్యం దాగి ఉందని, ప్రకృతిలో మమేకమవుతూ నేల, నీరు,చెట్టు, పుట్ట తదితర ప్రకృతి శక్తులన్నింటిని ఆరాధించడం మన సంస్కృతిలో భాగంగా కొనసాగుతుందని అన్నారు. వినాచయ చవితి ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే , ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్దతులను పక్కనబెట్టి పర్యావరణ హిత గణపతులకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. అనంతరం వృక్షశాస్త్ర అధ్యాపకులు దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరనానికి ముప్పు వాటిళ్లుతోందని, మన భక్తి వలన మరొకరికి ముప్పు వాటిల్లడం మంచిది కాదని కాబట్టి మట్టి వినాయకులను పూజిద్దాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, రాజేశ్వర్, జనార్దన్, వెంకటేష్, శ్రీనివాస్, సుష్మ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

# నిర్మల్ వార్త

## ఇచ్చిన హామీని నిలబెట్టాం

**– ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

సీఎం కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ సర్కారు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటుందని ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం భైంసా ఎంపిపి ఆఫీసులో ఆసరా కొత్త లబ్ధిదారులకు గుర్తింపు కార్డుడలను పంపిణీ చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. బిజెపి కాంగ్రెస్ పార్టీలు అభివృద్ధిని ఓర్వలేకనే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, ఇది ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. మున్ముందు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు సీఎం కేసీఆర్ ఆలోచనలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కల్పన, ఏఎంసి చైర్మెన్ పిప్నెర కష్ణ, నాయకులు భీంరావు, తోట రాము, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



## శ్రీరాజన్న ఆసుపత్రిలో

# ఉచిత వైద్య శిబిరం

లోకేశ్వరం,ప్రభాతవార్త

లోకేశ్వరం మండలంలోని ధర్మోర గ్రామంలో అమ్మనాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ రాజన్న ఆసుపత్రి లోకేశ్వరం వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మా అమ్మ నాన్న ఫౌండష్రన్ చైర్మన్ ఎం.ఆంజనేయులు మాట్లాడుతూ డాక్టర్ ప్రణయ్ ఆధిత్య డాక్టర్ సాగర్ వైద్య సిబ్బందితో కలిసి వైద్య శిబిరం ఏర్పాటు చేసి దాదాపు 250 మందికి బిపి మరియు షుగర్ ఇతర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. సీజనల్ వ్యాదులు ఎక్కువగా విజృంభించే అవకాశం ఉందని ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని తదితర విషయాలను సూచించారు. ఈకార్యక్రమంలో హాజరైన ప్రజా ప్రతినిధులు, నాయకులుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు, ఎస్ఐ సాయికుమార్, వైస్ ఎంపిపి మామిడి నారాయణ రెడ్డి, సర్పంచన శారద భాస్కర్, ప్రముఖ వ్యాపార వేత్త వెంకట్‌రావు, రాంజనేయులు రెడ్డి, ఓబుల్‌రెడ్డి సాయేందర్, ప్రకాష్, భోజారెడ్డి, అజోభ పటేల్, అనిల్ పటేల్, శ్రీనివాస్ గౌడ్, భోజన్న, భూమన్న, ఆసుపత్రి సిబ్బంది శివకుమార్, సతీష్, సృజన్ రాజు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కుక్క కాటుతో మృతిచెందిన గేదే

లక్ష్మణచందా, ప్రభాతవార్త



మండలంలోని పీచర గ్రామంలో తిప్పని నడిపి భూమన్న యొక్క గేదెను రెండు రోజుల క్రితం కుక్కలు దాడిచేయగా తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం 11.30 గంటలకు గేదె మృతిచెందినట్లు బాధితుడు తెలిపాడు. మృతిచెందిన గేదె విలువ సుమారు రూ. 55 వేలు ఉంటుందని తెలిపారు. పీచర గ్రామంలో మరో రైతు యొక్క ఎద్దు పాము కాటుతో మృతి చెందింది. ఈ యొక్క ఎద్దు విలువ రూ. 50 వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు.

మంచిర్యాల వార్త

# నవరాత్రి ఉత్సవాలకు మండపాలు సిద్ధం...

- నేడు కొలువుదీరనున్న వినాయకుడు
- విగ్రహాలు, పూజ సామాను కొనుగోళ్లలో భక్తుల నిమగ్నం
- గణపతి వేడుకల్లో అప్రమత్తత అవసరం...



కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

వినాయక చవితి పండుగను ఆనందోత్సాహాల నడుమ నిర్వహించుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. కోవిడ్ కారణంగా గత ఏడాది సామూహికంగా ఉత్సవాలు నిర్వహించలేదు. ఈ ఏడాది ప్రభుత్వం నుండి కరోనా నిబంధనల మేరకు అనుమతి ఇవ్వడంతో వాడవాడలా ఉత్సవాల నిర్వహణకు మండలపాలు వెలిశాయి. ఈ మేరకు బుధవారం వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానుండగా..

నవరాత్రోత్సవాలను వైభవంగా జరుపుకునేందుకు భక్తులు, ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాలు, పూజసామాగ్రి కొనుగోళ్లకు వచ్చిన వారితో మండల మార్కెట్ కిటకిటలాడింది.

### పత్రి,పూలు,పూజాసామాగ్రి...

వినాయక చవితి రోజున విఘ్నేశ్వరుడికి 21 రకాల పత్రులతో పూజిస్తారు. ఔషధ గుణాలు కలిగి ఉండే ఈ ఆకులను పూజించడం, ఆ తర్వాత చెరువుల్లో నిమజ్జనం చేయడం ద్వారా జలాలు శుభ్రమవుతాయని చెబుతున్నారు. కాగా, మాచి, పత్రి, గరిక, ఉత్తరేణి, ములక, ఉమ్మెత్త, తులసి, మారేడు, రేగు, మామిడి, రావి ఆకులు, దానిమ్మ, జాజిమల్లె, తెల్లమద్ది, దేవదారు పత్రం, గండకీ పత్రం, జిల్లేడు పత్రాలతో పాఉట మండలపాలు, విగ్రహాల అలంకరణ కోసం బంతి తదితర పూలను వినియోగిస్తారు. అలాగే ఉండ్రాళ్ళ, అద్దూలు, మిఠాయిలు కూడా పూజలో ఉపయోగిస్తారు.

### అప్రమత్త అవసరం...

గణేష్ నవరాత్రి వేడుకలు ఈనెల 31(బుధవారం) నుండి ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే భక్తులు ఉత్సవాల ఏర్పాటు, పూజలు, ఊరేగింపు, నిమజ్జనం ఇలా ప్రతి సందర్భంలో చిన్నపాటి జాగ్రత్తలు పాటిస్తే నవరాత్రులు విజయవంతమైనట్లే...



### మద్యం వద్దు..

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శోభాయాత్రలో యువత మద్యం మత్తులో జోగుతూ నృత్యాలు చేస్తుంటారు. నిమజ్జనం రోజు సైతం మద్యం తాగకుండా భక్తితో వేడుకల్లో పాల్గొనాలి. శోభయాత్రలో విద్యుత్ తీగలను పరిశీలిస్తూ అప్రమత్తంగా వాహనం ముందుకు సాగాలి.

### అధిక శబ్దాలు వద్దు..

పూజలు నిర్వహించే వేళల్లో వేదమంత్రాలు స్థానికులందరికీ వినిపించేలా మైకులు, డీజే బాక్సులు ఏర్పాటు చేస్తుంటారు. రోజంతా భక్తీ గీతాలు మోగించడంతో చిన్నారు, వృద్ధులు, విద్యార్థులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంది. పూజ జరగే వేళల్లోనే మైకులు వాడటం ఉత్తమం.



### అప్రమత్తతే శ్రీరామరక్ష..

మండపాలను నాణ్యమైన వస్తువులతో నిర్మించుకోవాలి, సత్రవర్తన కలిగిన సభ్యులను నియమించుకుని భక్తులను క్రమబద్ధీకరించేలా చూసుకోవాలి. మండపాల వద్ద టపాసులు, మందు గుండు సామాగ్రి ఉంచొద్దు. 24 గంటలూ సభ్యులు ఉండాలి. ఒక డ్రమ్‌లో నీరు, రెండు బకెట్లలో ఇసుక నింపి ఉంచుకోవాలి. శాంతి కమిటి సమావేశంలో పోలీసులు, అధికారులు, సూచించే అంశాలను పాటించాలి. నిమజ్జనం రోజు చెరువుల్లో, వాగుల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేటప్పుడు జాగత్రలు తీసుకోవాలి.

# పాఠశాలను సందర్శించిన అన్నపూర్ణ ట్రస్టు సభ్యులు

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలంలోని ఎంపీపీఎస్ చింతగూడ పాఠశాలను మంగళవారం శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు సభ్యులు, వాలంటీర్లు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న అల్పాహార పంపిణిలో వారు పాల్గొన్నారు. అనంతరం అన్నపూర్ణ ట్రస్టు కార్యదర్శి ఆనంద్ కడలి పాఠశాలలోని విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రతీ రోజు పళ్ల తోముకోవడం, క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవడం, గోర్లు కత్తిరించడం, జట్టు దువ్వడం, తదితర వాటి ద్వారా తమను తాము జాగ్రత్తగా చూసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యాభివృద్ధి కోసం తమ సహాయ సహకారాలు ఎళ్లప్పుడు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సుశాంత్, ధనుంజయ్, నరేష్, స్థానిక వాలంటీర్లు రఘువీర్ సింగ్, మల్లేశం, మురళీ, లక్ష్మణ్, ఎంపీపీఎస్ చింతగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు తలండి లక్ష్మణ్, నాగమణి, భాగ్యలక్ష్మి, కవిత, స్రవంతి, ఆయమ్మ కమలబాయి, ట్రస్ట సభ్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## మార్లవాయిలో గెస్ట్ హౌజ్‌కోసం స్థల పరిశీలన

జైనూర్,ప్రభాతవార్త

మండలంలోని మార్లవాయి గ్రామంలో మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి గెస్ట్‌హౌజ్ కోసం స్థలాన్ని పరిశీలించారు. చారిత్రాత్మిక గ్రామమైన మార్లవాయికు సందర్శకులు వస్తుంటారు. ప్రజల సౌకర్యార్థం గెస్ట్ హౌజ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గెస్ట్ హౌజ్ నిర్మాణం కోసం స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి వెంట సర్పంచ్ ప్రతిభ వెంకటేశ్వర్‌రావు, పంచాయతీ రాజ్‌శాఖ ఏఈ ధర్మేందర్, గ్రామస్థులు కనక కొద్దు , చత్రు, దేవు, జుగాదిరావు, నితీష్, తదితరులు ఉన్నారు.



# లక్షలాది మంది జీవితాలు మార్చిన ఘనత సద్గురు జూలాజి బాబాది

*** జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ప్రముఖులు * ఘనంగా పూలాజిబాబా జయంతి**



జైనూర్, ప్రభాతవార్త

తన హితబోధనాలతో లక్షలాది మంది జీవితాలను మార్చిన ఘనత సద్గురు పులాజిబాబాదని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ప్రముఖులు అన్నారు. మంగళవారం మండలంలోని పాట్నాపూర్‌లో నిర్వహించిన సద్గురు పూలాజిబాబా జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆంధ్ సాంప్రదాయ బద్ధంగా జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి డప్పులు వాయించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటి మానవులను ఆదరించాలని, పరమేశ్వరుడిని ఎక్కడో వెతుకాల్సి న అవరం లేదని మానవుల్లోనే పరమేశ్వరుడున్నాడని బోధనాలు చేశారన్నారు. బాబా పిలుపు మేరకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి లక్షలాది మంది వారి జీవితాలను మార్చుకున్నారన్నారు. ప్రతీ ఒక్కరు వమానీయుడి ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీవో వరుణ్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, ఆదిలాబాద్ జడ్పిచైర్మన్ రాథోడ్ జనార్ధన్, మాజి ఎంపి గోడాం నగేష్,, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు, ఎంపిపి కుమ్ర తిరుమల, ఆలయ కమిటి అధ్యక్షుడు ఇంగ్లె కేశ్, ఉపాధ్యాయులు ఇంగ్లె వామన్, ఎంపిడిఓ ప్రభుదయ , భక్తులు ఉన్నారు.





డప్పులు వాయిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, పాల్గొన్న ఎమ్మెల్యేలు, ప్రముఖులు

# సమాచారం మాకు... బహుమతి మీకు

**- జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్**



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ సురేష్‌కుమార్

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

సమాచారం మాకు.. బహుమతి మీకు.. అంటూ జిల్లాలో సంచరిస్తున్న మావోయిస్టుల వివరాలతో కూడిన పోస్టర్‌ను జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ విడుదల చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎఎస్పి అచ్చేశ్వర్‌రావుతో కలిసి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మావోయిస్టులకు సంబంధించిన సమాచారాన్ని అందిస్తే వారికి ఒక్కొక్కరికి రూ. 5 లక్షల నుండి రూ. 20లక్షల నగదు బహుమతి ప్రకటించినట్లు తెలిపారు. వారి సమాచారం తెలిజేస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. వారికి సంబంధించిన సమాచారం తెలిస్తే 8332801100 (ఎస్పి), 8333986921(ఏఎస్పి), 8333986294 (డిఎస్పి) నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

# మట్టితో చేసిన విగ్రహాలు వాడాలి



ఆసిఫాబాద్, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టితో చేసిన విగ్రహాలు ప్రజలందరూ వాడాలని జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కుమ్రం భీం జిల్లా కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఎస్పి, అడిషనల్ ఎస్పి అచ్చేశ్వర్‌రావుకు మట్టితో చేసిన గణేష్ విగ్రహాలను అందజేశారు. ఈసందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను ప్రజలు వాడవద్దని దీంతో నీరు కాలుష్యం కావడంతో పాటు పక్షులు, జంతువులు మృతిచెందుతున్నాయని వాపోయారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రజలందరూ మట్టితో తయారు చేసి విగ్రహాలను మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేష్ , ప్రధాన కార్యదర్శి మొండి కార్యదర్శి మహేష్, ఉపాధ్యాక్షుడు సునిల్ ఉన్నారు.

## కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త





# ఉపాధి కూలీల వేతనాలు చెల్లించకుంటే ఎంపీడీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

**- సీఐటియూ మండల కన్వీనర్ ఆనంద్‌రావు**

కెరమెరి, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన కొన్ని గ్రూపులకు ఉపాధిహామీ కూలీ డబ్బులు చెల్లించకుంటే ఎంపిడిఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సీఐటియూ మండల కన్వీనర్ కొటికెల ఆనంద్‌రావు అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధిహామీ కూలీలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కేవలం రెండు వారాలకు సంబంధించిన డబ్బులు మాత్రమే చెల్లించారని, కొంత మందికి ఆరు వారాల పనిదినాల డబ్బులు చెల్లించలేదని ఉపాధిహామీ పనులకు హాజరు కాని గ్రూపులకు కూలీ డబ్బులు ఎలా చెల్లిస్తున్నారని ప్రశ్నించారు. వారంలో కూలీ డబ్బులు చెల్లించకుంటే ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ కూలీలు నరేష్, వెంకటి, ప్రశాంత్, శ్రీకాంత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# మద్యం పట్టివేత

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

జిల్లాలో అక్రమంగా తరలిస్తున్న మద్యంను పట్టుకున్నట్లు ఆబ్కారి శాఖ సీఐ మోసిన్ అలీ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా తాండూర్‌లోని గణేష్ వైన్స్ నుండి ఆసిఫాబాద్‌కు చెందిన మనోజ్ తన వాహనంలో అక్రమంగా మద్యంను తరలిస్తుండగా రెబ్బెన సమీపంలో తనిఖీలు నిర్వహిస్తుండగా అబ్కారి శాఖ సిబ్బంది పట్టుకున్నట్లు తెలిపారు. వీటి విలువ రూ. 60వేల వరకు ఉంటుందని తెలిపారు. పట్టుకున్న మద్యంను స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఅబ్కారి ఎస్ఐ నర్సింహ చారి, కానిస్టేబుల్‌లు దిలిప్, కమలాకర్, మమత, కిరణ్, తదితరులు ఉన్నారు.

# శాంతియుతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

పెంచికల్‌పేట్, ప్రభాతవార్త

పెంచికల్‌పేట్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రమన్‌కుమార్ గ్రామాల్లోని అన్ని వినాయక మండలపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎలాంటి గొడవలకు దారి తీయకుండా చూసుకోవాలని సూచించారు.



# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**- 76 మందికి పంపిణీ చేసిన మంత్రి గంగుల**



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** పేదలకు ఆపద సమయంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తున్నదని రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. మంత్రి మీ సేవ కార్యాలయంలో శుక్రవారం 76 మందికి రూ.30 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్కారు దవాఖానాల్లో మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. పలు వైద్య ఖర్చుల కింద సిఎంఆర్ఎఫ్ పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదన్నారు.

# పోషక ఆహారాన్ని తప్పక వినియోగించుకోవాలి

**- లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ అగర్వాల్**



**గంగాధర,ప్రభాతవార్త:** గర్భిణీ స్త్రీలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణి చేస్తున్న పోషకాహారాన్ని తప్పక వినియోగించుకోవాలని లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ అగర్వాల్ అన్నారు. గంగాధర మండలం బూర్గుపల్లిలో మంగళవారం అంగన్‌వాడి కేంద్రంలో పోషక అభియాన్ కార్యక్రమంలో బాగంగా పాల్గొన్నారు. గర్బినీ స్త్రీలు ,పిల్లల తల్లులు పోషకాహారం తీసుకోవడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. గ్రామంలో డ్రైడే నిర్వహించి ప్రజలకు పరిశుబ్రతపై అవగాహాన కల్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాగి రమ్య మహిపాల్‌రావు,ఎంపిటిసి దూలం లక్ష్మి శంకర్‌గౌడ్, ఉప సర్పంచ్ ఆడెపు నవ్య,ఎంపిడివో బాస్కర్‌రావు, తహీసీల్దార్ శ్రీనివాస్,సిడిపివో వైద్యసిబ బ్బంది పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలను ఉపయోగిద్దాం...పర్యావరణ కాలుష్యాన్ని నిర్మూలిద్దాం

**- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్దే**

**సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త :** ప్రతిఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణ కాలుష్యాన్ని నిర్మూలిద్దామని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్దే పిలుపునిచ్చారు. మానేరు స్వచ్చంద సంస్థ, సంతోష్ ఎలక్ట్రికల్స్ అండ్ ఇంజనీరింగ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్దే విద్యార్థులు, ప్రజలకు మట్టి విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతిరోజు ఇంట్లో మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసిన విగ్రహాలతో జల కాలుష్యం పెరిగి మానవాళికి ముప్పు వాటిల్లుతుందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పార్యరిస్‌తో తయారు చేసిన విగ్రహాల వాడకాన్ని తగ్గించి మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించేందుకు ప్రజలు ఆసక్తి చూపాలన్నారు. మానేరు స్వచ్చంద సంస్థ వారి ఆధ్వర్యంలో గత 10






సంవత్సరాలుగా మట్టి విగ్రహాలు పంపిణీ చేయడం, అలాగే ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయుటకు ముందు, ముందస్తు సమాచారం పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన తర్వాత పోలీసు క్లియరెన్స్ పొందాల్సిన అవసరం ఉందని అందుకోసం ఏదైనా కంప్యూటర్, మొబైల్‌నందు అప్లై చేసుకోవాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలీస్ పోర్టల్. "టిఎస్‌పోలీస్ డాట్ గౌట్ డాట్ ఇన్" వెబ్‌సైట్‌నందు వివరాలు పొందుపరిచి అప్లికేషన్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్‌నందు అందించాలని సూచించారు. ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ వారి పర్మిషన్ తీసుకోవాలని విగ్రహాలను రోడ్ల మీద కాకుండా రోడ్డుకు పక్కన ఏర్పాటు చేసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. గణేష్ మండపాల వద్ద గానీ నిమజ్జనం రోజున గానీ డీజేలకు అనుమతి లేదని తెలిపారు. నిమజ్జనం రోజున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా సంతోషంగా సంబరాలు జరుపుకోవాలన్నారు. పోలీసు వారి సలహాలు సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానేరు స్వచ్చంద సంస్థ మేనేజర్ చింతోజు భాస్కర్, నారాయణ, దుర్గచారి, రమేష్, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# చెంజర్ల గ్రామాన్ని సందర్శించిన జిల్లా మలేరియా అధికారి



**మానకొండూర్, ప్రభాతవార్త:** మండలంలోని చెంజర్ల గ్రామాన్ని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రాజగోపాల్ మంగళవారం సందర్శించారు. చెంజర్ల గ్రామానికి చెందిన అనితరాజు కుమారుడు సాయికుమార్ అనే బాలుడు సోమవారం డెంగ్యూ జ్వరంతో మృతి చెందడంతో మలేరియా అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ గ్రామంలో ప్రతిరోజు డ్రై డే పాటించాలని, ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాలకు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బోళ్ల వేణుగోపాల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వినత, డాక్టర్ అనూష, సీహెచ్ఓ రాజునాయక్, ఏఎంఓ మహేందర్‌రెడ్డి, సూపర్వైజర్ రామనాథం సరోజ, ఏఎన్ఎం శ్యామల, విజయేంద్ర పాల్గొన్నారు.




# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజిద్దాం

**- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులను పూజించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ప్రజలను కోరారు. తెలంగాణ పారిశుద్ధ్య బోర్డు, లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో మంగళవారం బస్టాండ్, అయ్యప్ప మందిరం వద్ద నిర్వహించిన మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని 400 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంచారు. రంగులు ఉపోయగించిన గణపతి విగ్రహాలతో పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందన్నారు. పర్యావరణాన్ని కాపాడే బాధ్యతగా మట్టి గణపతిని పూజించాలని సూచించారు. కలెక్టరేట్ సూపరిండెంట్ తూము రవీందర్, తహసీల్దార్ సుధాకర్, పొల్యూషన్ బోర్డు ఏఈఈ వీరేష్, ఎఎస్ కనక జ్యోతి, లయన్స్ క్లబ్ పెద్దపల్లి అద్యక్షుడు శశాంక్, కార్యదర్శి వెంకటేశ్వర్లు, రమేస్, విజయ, జయపాల్‌రెడ్డి, రాజగోపాల్, అజీజ్, మూర్తి, మహేందర్, శ్రీనివాస్ తదితరులున్నారు.




# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై సవతి ప్రేమ



**- కాంగ్రెస్ పాలనలోనే దేశాభివృద్ధి - ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో, ప్రబాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఒకరిపై ఒకరి విమర్శలు చేసుకుంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి ముత్తుభారత్‌తో పాటు టిఆర్ఎస్ ముక్తి తెలంగాణ కూడా కావాలని అప్పుడే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. యూపిఏ పాలనలో ఎన్నికల మేనిఫేస్టోలో హామి ఇవ్వకపోయినప్పటికి రైతులను చేసేందుకు 70 వేల కోట్లు రూపాయలు కేంద్రం మంజూరు చేసిందన్నారు. గ్రామీణ వ్యవసాయ కూలీల కోసం ఉపాధి కల్పించేందుకు మహాత్మ గాంది జాతీయ ఉపాది హామి పథకం ప్రవేశపెట్టామని నిరుపేదల కడుపు నింపేందుకు ఆహార భద్రత చట్టం తీసుకువచ్చామని అన్నారు. ప్రస్తుత ఎన్‌డిఏ ప్రభుత్వం విస్మరించి బడా వ్యాపారులు పెట్టుబడుదారులుకు 8 ఏళ్ల కాలంలో 10 లక్షల కోట్లు మాఫీ చేయడం రైతుల పట్ల వివక్షకు నిదర్శనం అన్నారు. సీఎం కెసిఆర్ మేడిపండు ముసుగు తొలగిందని టిఆర్ఎస్ ముసుగు ఇక్కడి రైతులను గుర్తించారని కేసిఆర్ పంజాబ్ రైతు నాయకులతో చర్చలు చేస్తూ ప్రభుత్వ చేతకానితన్నాన్ని కప్పు పుచ్చుకోవటానికి ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను సీఎం కెసిఆర్ నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. రైతులకు ఉచిత విద్యుత్తును అందించేందుకు వైయస్సార్ మొదటి సంతకాన్ని చేసి రైతులకు పెద్ద పీట వేయిస్తే సీఎం కెసిఆర్ 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నామంటూ కేవలం 9 గంటలు మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. 24 గంటల విద్యుత్ సరపరా పై సబ్ స్టేషన్ల వారీగా ఎన్ని ట్రాన్స్ఫార్మర్లు ఆగస్టులో రిపేర్ వచ్చాయో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరంలో విద్యుత్ వినియోగం లేకపోయిన రైతులకు 9 గంటల విద్యుత్ సరాఫరా ఇవ్వడం ఏంటని నిలదీశారు. పాడి రైతులకు ప్రోత్సాహకం వెంటనే విడుదల చేయాలి. ఈ సమావేశంలో పిసిసి సభ్యులు గిరి, నాగభూషణం, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండ శంకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు రమేష్‌బాబు, నారాయణరెడ్డి, పుప్పాల అశోక్, రాధకిషన్, జగదీష్, యువజన అధ్యక్షులు మధు, స్వామి రెడ్డి, రాజిరెడ్డి, సాయి పాల్గొన్నారు.

